PRGI Regd. No : APTEL/26/A4268

సలాం ప్రాద్దుటూరు

తెలుగు మాసపత్రిక

నంవుటి : 01 నంచిక : 02 వైయస్ఆర్ కడప/అన్నమయ్య ఎడిటర్ : బి.ఎన్.భాబామొహిద్దీన్ జూన్ 2026 పేజీలు: 16 వెల.యా.10/-

విద్యతో పాటు ఉపాధికి ప్రోత్సాహం

నలాం ప్రొద్దుటూరు (కాసుమూరు): రాష్ట్రవ్యాప్తంగా 17 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నామని వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ చెప్పారు. గురువారం వెంకటాచలం మండలం కాసుమూరులోని హజరత్ సయ్యద్ మస్తాన్ వలి స్వామి దర్గా ప్రాంగణంలో నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు, యువత విద్యతో పాటు ఉపాధి నైపుణ్యాలను కూడా అలవరుచుకోవాల్సిన అవసరం ఉందని, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ఇటువంటి శిక్షణా కేంద్రాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.టైలరింగ్‌తో పాటు కంప్యూటర్ శిక్షణను కూడా అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన అన్నారు.నైపుణ్యాభివృద్ధి ద్వారా సమాజంలో ఆర్థిక స్వావలంబన పెంపొందించడమే లక్ష్యమని వివరించారు. అలాగే ఈరోజు కార్యక్రమంలో పాల్గొన్న నర్సిపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.వక్ఫ్ బోర్డు సీఈఓ యాకూబ్ ఖాజీ, డైరెక్టర్లు బేపారి జాకీర్ అహ్మద్ ,షేక్ అక్రమ్, మహమ్మద్ ఇస్మాయిల్ బేగ్, తదితరులు పాల్గొని కుట్టు యంత్రాలను పంపిణీ చేశారు. ఈరోజు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

సీషెల్స్‌లో ప్రధాని మోదీకి ఘన స్వాగతం

-'కచ్' నృత్యాలతో హోరెత్తించిన ప్రవాస భారతీయులు!

విక్టోరియా (సీషెల్స్), : భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం శనివారం సాయంత్రం సీషెల్స్ దేశ రాజధాని విక్టోరియాకు చేరుకున్నారు. సీషెల్స్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ప్రధానికి ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీ మరియు ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఘనంగా, సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు పరిసరాల్లో ప్రవాస భారతీయులు భారీ సంఖ్యలో చేరి 'మోదీ.. మోదీ' అంటూ నినాదాలు చేస్తూ, భారతీయ సంప్రదాయ 'కచ్' నృత్యాలతో ప్రధానికి అపూర్వ స్వాగతం పలికారు. ప్రవాస భారతీయుల సాంస్కృతిక అనుబంధంపై ప్రధాని మోదీ 'ఎక్స్' (�శ) వేదికగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా పలు కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మరియు సీషెల్స్ అధ్యక్షుడు సంయుక్తంగా అక్కడి నేషనల్ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. అక్కడ ప్రపంచంలోనే అత్యంత వృద్ధ జీవిగా గుర్తింపు పొందిన 194 సంవత్సరాల అల్డాబ్రా జెయింట్ తాబేలు (జొనాథన్) ను ప్రధాని ఆసక్తిగా వీక్షించి, దానికి ఆహారాన్ని తినిపించారు. అనంతరం అక్కడ ఒక మొక్కను నాటిన ప్రధాని.. ఆ తర్వాత ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. సీషెల్స్ జాతీయ దినోత్సవ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.

ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య ఒప్పందం

ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య ఒప్పందం కుదిరింది. వాషింగ్టన్ వేదికగా జరిగిన నాలుగు రోజుల చర్చల తరువాత అమెరికా, ఇజ్రాయెల్, లెబనాన్‌లు త్రైపాక్షిక ఫ్రేమ్‌వర్క్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేశాయి. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సమక్షంలో ఇజ్రాయెల్, లెబనాన్ రాయబారులు యెచియేల్ లీటర్, నాడా హమదేహ్, యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ డాన్ హోలర్‌లు అగ్రిమెంటుపై సంతకాలు చేశారు. ఇజ్రాయెల్, లెబనాన్‌లోని హెజ్‌బొల్లా గ్రూప్‌తో కొన్ని నెలల పోరాటం తర్వాత విస్తృత ఒప్పందం కుదిరేందుకు ఇది ముందడుగుగా నేతలు అభివర్ణించారు. ఇరు దేశాల మధ్య శాంతి నెలకొనడానికి ఇది చాలా కీలక పరిణామమని మార్కో రూబియో పేర్కొన్నారు. అయితే పలు సవాళ్లను ఎదుర్కోవాల్సి రావచ్చని ఆయన హెచ్చరించారు. అయితే ఈ ముసాయిదా ఒప్పందంలోని అంశాలు వెల్లడి కాలేదు. ఈ ఒప్పందంలో మిలిటెంట్ గ్రూప్ హెజ్‌బొల్లాను చేర్చలేదు. దీంతో లెబనాన్‌లో అంతర్యుద్ధం తప్పకపోవచ్చని ఆ గ్రూప్‌నకు చెందిన ఓ నేత పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య కుదిరిన ఫ్రేమ్‌వర్క్‌తో క్రమంగా తాము వదిలేసిన భూభాగాలను లెబనాన్ ఆర్మీ బలగాలు స్వాధీనం చేసుకుంటాయని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం దక్షిణ లెబనాన్ లోని రెండు ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ బలగాలు క్రమంగా వీడుతాయి. ఇదే సమయంలో పైలట్ సెక్యూరిటీ అరేంజ్‌మెంట్‌లో భాగంగా ఆ ప్రాంతంలో లెబనాన్ బలగాలు మోహరించనున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

అందరికీ సంపూర్ణ ఆరోగ్యం కోసమే సంజీవని పథకం: సీఎం చంద్రబాబు



ప్రకాశం/గిద్దలూరు, : రాష్ట్ర ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "సంజీవని" పథకాన్ని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం కిష్టంశెట్టిపల్లిలో ఏర్పాటు చేసిన 'సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్'ను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ పథకం ఆరోగ్య రంగంలో ఒక గేమ్ ఛేంజర్ అని కొనియాడారు. 'మన మిత్ర' ద్వారా వేగవంతమైన వైద్య సేవలు నేరుగా ఇంటి వద్దకే అందుతాయని, ఆగస్టు 15 నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువత అంతా క్వాంటమ్, ఏఐ (ూ×) టెక్నాలజీలు నేర్చుకోవాలని, జనాభా సమతుల్యత కోసం "ఒకరు వద్దు.. ముగ్గురు ముద్దు" అనే విధానాన్ని ఆలోచించాలని సూచించారు. గత వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, వారు కేవలం మూడు ముక్కలాట ఆడారని సీఎం చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. విజయవాడ సాయికృష్ణ కేసులో డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారిని లాగాలని కుట్రలు చేశారని ఆరోపించారు. హోం మంత్రి వంగలపూడి అనిత గారి మేకప్‌పై వైసీపీ మాజీ మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రాజకీయాలకే అర్హత లేని ఆ గొడ్డలి పార్టీ ఆడబిడ్డలను అవమానిస్తోందని, ఇకపై ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే వారికి రాష్ట్రంలో అదే చివరి రోజు అవుతుంది" అని ముఖ్యమంత్రి గట్టిగా హెచ్చరించారు.

ఎస్‌బీఐ - తెలంగాణ ప్రభుత్వం మధ్య ముగిసిన భూ వివాదం

ప్రభుత్వానికి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యానికి మధ్య రాయదుర్గం భూముల విషయంలో నడుస్తున్న వివాదం ముగిసింది. ఇరు వర్గాల మధ్య జరిగిన చర్చలు విజయవంతం కావడంతో పరస్పర అంగీకారంతో కూడిన సయోధ్య కుదిరింది. జూన్ 22న జరిగిన మొదటి రౌండ్ చర్చల అనంతరం, కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే నిర్వహించిన రెండో సమావేశంలో ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం లభించింది. తాలి విడత చర్చల్లో భాగంగా జూన్ 23న తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ స్థలాలను ఎస్‌బీఐ ఉన్నతాధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ప్రభుత్వం చూపించిన కొత్త స్థలాలు బ్యాంక్ అవసరాలకు అనుకూలంగా ఉండటంతో, ప్రభుత్వ ప్రతిపాదనలకు ఎస్‌బీఐ సానుకూలంగా మొగ్గు చూపింది. ప్రభుత్వం ఆఫర్ చేసిన ఈ కొత్త ప్రతిపాదనలకు ఎస్‌బీఐ బృందం అంగీకారం తెలిపింది. ప్రభుత్వ ప్రతిపాదనలకు ఎస్‌బీఐ క్షేత్రస్థాయి బృందం అంగీకరించినప్పటికీ, దీనిపై తుది నిర్ణయం కోసం బ్యాంక్ తన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల అనుమతిని కోరనుంది. బోర్డు ఆమోదం లభించిన వెంటనే ఈ భూ బదిలీ ప్రక్రియ అధికారికంగా తదుపరి దశకు చేరుకుంటుందని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. ఇరుపక్షాలు సమ్మతించడంతో ఈ వ్యవహారం వేగంగా ముందుకు సాగనుంది. ప్రస్తుతం ఈ భూ వివాదానికి సంబంధించిన కేసు కోర్టు పరిధిలో ఉన్నందున, న్యాయపరమైన ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తామని ఇరు వర్గాలు స్పష్టం చేశాయి. కోర్టు విచారణ కొనసాగుతున్న తీరుకు అనుగుణంగానే, అవసరమైన అన్ని చట్టబద్ధమైన , అధికారిక చర్యలను పూర్తి చేసి ఈ వివాదానికి పూర్తిగా తెరదించుతామని ఉమ్మడి ప్రకటనలో తెలిపారు. అంటే.. తదుపరి విచారణలో ఎస్బీఐ తమ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటుంది.

అమరావతి రైతుల పేరుతో వైసీపీ కొత్త డ్రామాలు: మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ధ్వజం!

అమరావతి : రాష్ట్ర రాజధాని అమరావతి మరియు అక్కడి రైతుల పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సరికొత్త రాజకీయ డ్రామాలకు తెరలేపిందని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల తమ పాలనలో అమరావతిని సర్వనాశనం చేసి, భూములిచ్చిన రైతులను రోడ్డున పడేసి, లాఠీఛార్జీలతో హింసించిన వైసీపీ నేతలు.. ఇప్పుడు హఠాత్తుగా రైతులపై మొసలి కన్నీరు కారుస్తుండటం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించేందుకు మరియు రైతులకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చేందుకు అచంచలమైన నిబద్ధతతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఐదేళ్లపాటు ఉత్తర కుమార ప్రగల్భాలు పలికి, మూడు రాజధానుల పేరిట రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైసీపీకి అమరావతి రైతుల గురించి మాట్లాడే కనీస నైతిక హక్కు లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి మరియు ఆయన పార్టీ నాయకులు ఆడుతున్న ఈ సరికొత్త రాజకీయ నాటకాలను, వారి ద్వంద్వ నీతిని రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా అమరావతి రైతాంగం గమనిస్తున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి హెచ్చరించారు.

చిత్ర పరిశ్రమకు తీరని లోటు

-ప్రముఖ దర్శకుడు భాగ్యరాజ్ మృతిపై డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం!

అమరావతి : ప్రముఖ చలనచిత్ర దర్శకుడు, నటుడు, రచయిత కె. భాగ్యరాజ్ గారి హఠాన్మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కల్యాణ్ గారు తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. భాగ్యరాజ్ గారు కన్నుమూశారనే వార్త తనను ఎంతో కలచివేసిందని పేర్కొంటూ.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ గారు భాగ్యరాజ్ గారి సినీ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ.. ఒక సాధారణ రచయితగా, సహాయ నటుడిగా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత తమిళ చిత్ర పరిశ్రమలో దర్శకుడిగా, హీరోగా అద్భుతమైన గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. అయన సృష్టించిన వైవిధ్యమైన కథలు, స్క్రీన్‌ప్లేలు తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో రీమేక్ అయి ఘనవిజయం సాధించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా ప్రేమ, కుటుంబ అనుబంధాలను వెండితెరపై ఆయన మలిచిన తీరు ఒక తరం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుందని శ్లాఘించారు. భారతీయ సినీ రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ, ఈ కష్టసమయంలో భాగ్యరాజ్ గారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

'పల్స్ పోలియో'

పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పల్స్ పోలియో ఇమ్యునైజేషన్" కార్యక్రమం నేడు (ఆదివారం) జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా ప్రారంభమైంది. అప్పుడే పుట్టిన పసికందు నుండి ఐదు సంవత్సరాల లోపు వయసున్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ూనజ), ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్లు మరియు రైల్వే స్టేషన్లలో ప్రత్యేక పోలియో బూత్‌లను ఏర్పాటు చేశారు. గతంలో చుక్కలు వేయించినప్పటికీ, నేటి ప్రత్యేక డ్రైవ్‌లో మీ చిన్నారులకు మళ్లీ పోలియో చుక్కలు వేయించడం ద్వారానే పూర్తి రక్షణ లభిస్తుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. శాశ్వత అంగవైకల్యానికి కారణమయ్యే ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలను దగ్గర్లోని పోలియో కేంద్రాలకు తీసుకెళ్లి చుక్కలు వేయించాలని, ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరుతున్నారు.

పాస్టర్లకు ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు

సలాం ప్రొద్దుటూరు (విజయవాడ): సోమవారం విజయవాడ లో నీ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్లకు క్రిస్టియన్ డెమోక్రటిక మూవ్ మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఎస్ ఐ ఆర్ అవగాహన సమావేశం జరిగింది.మేలుకో అంధ్రప్రదేశ్ తరపున కె ఎం ఎ సుభాన్ , రమేష్ పట్నాయక్ పాల్గొన్నారు.

చికిత్స కోసం ముంబై కు చేరుకున్న డెప్యూటీ సీఎం పవన్

సలాం ప్రొద్దుటూరు: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కొద్దిసేపటి క్రితం ముంబైకి చేరుకున్నారు. గత కొంతకాలంగా భుజాలకి సంబంధించిన రొటేటర్ కఫ్ గాయం, రెండు భుజాలకి చెందిన కండరాలు పూర్తిగా చిట్లడంతో ఇబ్బందిపడుతున్న అయన వైద్య పరీక్షల నిమిత్తం కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. పవన్ కళ్యాణ్ వెంట సతీమణిహో అన్నా కొణిదెల ఉన్నారు.

దోపిడీ చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

సలాం ప్రొద్దుటూరు (కడప): జిల్లాలో చదువు పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులతో దోపిడీ చేస్తున్నా కార్పొరేట్ విద్యా సంస్థ ల పై చర్యలు తీసుకోవాలని వైస్సార్సీపీ కడప జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త, కమలాపురం నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయి కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం డి ఈ ఓ ఆఫీస్ లో కడప జిల్లా విద్యార్థి విభాగం నాయకులతో కలిసి డి ఈ ఓ శంశుద్దిన్ వినతి పత్రం ఇచ్చారు..విద్యతో వ్యాపారం చేస్తున్న నారాయణ, శ్రీ చైతన్య,శ్రీ భాష్యం లపై చర్యలు తీసుకోవాలనీ వారు డిమాండ్ చేశారు.చదువు పేరుతో పాఠశాలల ఆవరణంలోనే పుస్తకాలు, యూనిఫామ్, షూస్, మరియు అనేక పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల,లక్షలు రూపాయలు దోపిడీ చేస్తూ వ్యాపారానికి దిగజడిన ప్రవేట్ విద్యా సంస్థల పై క్రిమినల్ కేసు లు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ కోరారు.కడప నగరం లో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యాసంస్థ లకి ఏమాత్రం తగ్గకుండా దోచుకుంటున్నారని వివరించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో ఎలాంటి సదుపాయాలు లేకపోయినా అన్ని సదుపాయాలు ఉన్నాయని మాయమాటలతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, యూనిఫామ్, షూస్, మెయింటినెన్స్ అనే అనేక పేరుతో వేల, లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు... దీనిపైన వైస్సార్సీపీ ప్రశ్నించగా అలా ఎం జరగడం లేదని అనే విధంగా వ్యవహరిస్తున్నారనీ తెలిపారు. ఈ మధ్యకాలంలో కార్పొరేట్ విద్యాసంస్థలు దోపిడీకి పాల్పడుతుండగా అడ్డుకోవడం జరుగుతుందన్నారు...దీనిని కేవలం కార్పొరేట్ వాళ్లు దోచుకుంటున్నారు మమ్మల్ని ఎవరు గమనించగలరు అనే అపోహతో ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా ఈ మధ్యకాలంలో విచ్చలవిడిగా చదువుతో వ్యాపారం చేయడం జరుగుతుందన్నారు... వై ఎస్ ఆర్ సి యు సంఘంగా అనేక విద్యార్థి సంఘాలుగా కార్పొరేట్ విద్యా సంస్థలకు ఎప్పుడు కూడా వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. .. దీనిని పైన అనేకమార్లు జిల్లా విద్యాశాఖ అధికారులకు విన్నవించుకున్న చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం చెందుతున్నారనీ వారు వివరించారు...ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి డి ఈ ఓ, జిల్లా కలెక్టర్ స్పందించి దోపిడీ చేసే ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ కడప జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త, కమలాపురం నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయి కుమార్ రెడ్డి , కడప నగర ఉపా అధ్యక్షులు జబ్బార్ జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శులు రాయుడు ,మహేష్ , కడప నియోజకవర్గం విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి విష్ణు , విద్యార్థి విభాగం నాయకులు ప్రశాంత్ , చిట్టి బాబు పాల్గొన్నారు..

వద్దిరాల ధన్నవాడ మధ్యలో ఘోర ప్రమాదం

సలాం ప్రొద్దుటూరు (మైలవరం): మైలవరం మండలం వద్దిరాల ధన్నవాడ మధ్యలో ఘోర ప్రమాదం సోమవారం రాత్రి జరిగింది.పోరుమామిళ్ల దగ్గర వాసుదేవపురంనకు చెందిన ఐచర్ డ్రైవర్ ఐళ్లారి దగ్గర రాజమండ్రి కి మొక్కలను తీసుకువెళ్లారు. తిరుగు ప్రయాణంలో డ్రైవర్ శ్రావణ్ మూడు రోజుల నుంచి నిద్ర లేక నిద్ర మత్తులో సిమెంట్ ట్యాంకను ఢీకొట్టడం జరిగింది. డ్రైవర్ శ్రావణ్ మృతి. ఐచర్ లో ఇరుక్కున్న డ్రైవర్ని జెసిపి సహాయంతో బయటకి వెలికి తీశారు.ఈ ఘటనలో క్లీనర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని, ఐచర్ క్లీనర్ను అంబులెన్స్ కు ఫోన్ చేసి హాస్పిటల్ కి పంపించారు. క్లీనర్ కూడా ప్రాణాపాయ స్థితిలో ఉన్నదని విశ్వసినీయ సమాచారం, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం తెలిసిన వెంటనే రూరల్ సీఐ కులయప్ప, మైలవరం ఎస్ఐ శ్యాంసుందర్ రెడ్డి, తలమంచి పట్నం ఎస్సై హైమావతి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ముక్తియర్ ఆధ్వర్యంలో సర్ అవగాహన సదస్సు

సలాం ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులోని టీడీపీ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఐ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. వి.ఎన్. ముక్తియార్ అధ్వర్యంలో జరిగింది.ఈ సదస్సుకు ప్రొద్దుటూరులోని వివిధ మసీదుల ఇమాములు హాజరయ్యారు. ముస్లిం సమాజంలో చదువుకున్న వారి సంఖ్య తక్కువగా ఉండటంతో, ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేదా అపోహలు తలెత్తకుండా వారికి సరైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు, మాజీ ఎమ్మెల్సీ ఎం.ఏ. షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం ఓటరు నమోదు ప్రక్రియపై తప్పుడు ప్రచారం చేస్తూ మైనార్టీలలో అనవసర భయాందోళనలు సృష్టించడం సరికాదని అన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా, చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.డా. వి.ఎన్. ముక్తియార్ మాట్లాడుతూ, ప్రొద్దుటూరులోని ప్రతి ముస్లిం ఓటరు తన ఓటు హక్కును ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించుకునేలా టీడీపీ పార్టీ తరఫున, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమన్వయం చేస్తూ అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

జామియా మస్జిద్ లో కొనసాగుతున్న " సర్ హెల్ప్ డెస్క్"

సలాం ప్రొద్దుటూరు: బేపారి ఆరిఫ్ ఆధ్వర్యంలోహో జామియా మస్జిద్ లో కొనసాగుతున్న "సర్ హెల్ప్ డెస్క్ " కార్యక్రమం. ఈ నెల 14 వ తేదీన ప్రజల కోసం ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హెల్ప్ డెస్క్ లో అందుబాటులో ఉంటు వీధి వార్డు అనే తేడా లేకుండా ఫామ్ నింపుతున్నారు.

తోతాపురి మామిడికి గిట్టుబాటు ధర కోసం కేంద్ర మంత్రికి ఎంపీ లేఖ

సలాం ప్రొద్దుటూరు : తోతాపురి మామిడికి గిట్టుబాటు ధర లభించక అల్లాడుతున్న చిత్తూరు, అన్నమయ్య, వైయస్ఆర్ కడప జిల్లాలోని మామిడి రైతులు. కిలో ధర 4 నుంచి 6 రూపాయలే పలుకుతుండటంతో అన్నదాతలు నష్టాలపాలు అవుతున్నారు.కర్ణాటక తరహాలో ఏపీలోని మామిడి రైతులకు వీఆ కింద ధరల లోటు చెల్లింపు పథకాన్ని తక్షణమే అమలు చేసి ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు లేఖ రాసిన వైయస్ఆర్సీపీ లోక్సభ ఫ్లోర్ లీడర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి .

యాసిన్ ఫర్నిచర్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

సలాం ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణం మైదుకూరు రోడ్డులోని ఖ-మార్ట్ కి ఎదురుగా యాసీన్ ఫర్నిచర్స్ ను సోమవారం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఖ.జ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వారకుల గురివి రెడ్డి , టి డి పి సీనియర్ నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,కానిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి,నంగనూరు పల్లె గురప్ప,మార్తల గురివి రెడ్డి,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఐ ఆర్ డిస్ట్రిబ్యూషన్ డిజిటిలేషన్ పై సమీక్ష సమావేశం

సలాం ప్రొద్దుటూరు: సోమవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎ ఇ ఆర్ ఓ అధ్యక్షతన ఎస్ ఐ ఆర్ డిస్ట్రిబ్యూషన్ డిజిటిలేషేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సూపర్వైజర్లు పాల్గొని, ఎస్ ఐ ఆర్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ పురోగతి, పెండింగ్ పనులు, అలాగే నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి తగిన సూచనలు అందజేయడం జరిగింది.

కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభించిన ఏఎస్పీ విభూకృష్ణ

సోమవారం పట్టణంలోని గాంధీ రోడ్డులోని ఐసీఐసీఐ బ్యాంకు పై అంతస్తులో కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మైదుకూరు రోడ్డులోని ఆరవేటి థియేటర్ నుంచి శివాలయం రోడ్డు, టివి రోడ్డు, గాంధీ రోడ్డు మీదుగా బ్రాంచ్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఉత్సవ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ విభూకృష్ణ హాజరయ్యారు. కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ సంస్థ సేవలను ప్రశంసించారు. ప్రజలకు మరింత చేరువగా ఇన్సూరెన్స్ సేవలు అందించడంలో కోటక్ లైఫ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఆయనకు నిర్వాహకులు శ్రీకృష్ణుని చిత్రపటం అందించి సత్కరించారు. ప్రొద్దుటూరు ఆర్థికంగా దక్షిణ భారతదేశంలో ప్రముఖ పట్టణంగా అభివృద్ధి చెందుతోందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ఇంచార్జ్ కె.ఎన్.రెడ్డి మాట్లాడుతూ, ప్రొద్దుటూరు అఫీషియల్ బ్రాంచ్ ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన ఇన్సూరెన్స్ సేవలు అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి దేశంలోని ప్రతి పౌరుడికి ఇన్సూరెన్స్ రక్షణ కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సంస్థ పని చేస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీనాథ రెడ్డి, ఎల్ఎంపి మురళీ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ దేవకుమార్, ఏజెన్సీ పార్ట్నర్లు, అడ్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ పై వరకట్నం వేధింపుల కేసు నమోదు

సలాం ప్రొద్దుటూరు : పొద్దుటూరు పట్టణంలోని మున్సిపల్ కాలనీ నందు నివాసముండే సిరివెళ్ల ఇషాక్ మరియు సుజాతల కుమార్తె ప్రియాంకను నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం గొడిగెనూరు గ్రామానికి చెందిన ఇండ్ల భరత్ కుమార్ తో 2025 ఆగస్టులో వివాహమైనది. ప్రస్తుతం భరత్ కుమార్ నంద్యాల జిల్లా ఫింగర్ ప్రింట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నాడు. వివాహం అయినప్పటినుండి తన భార్య ప్రియాంకను మానసికంగా శారీరకంగా హింసించి అదనపు కట్నం కావాలని వేధించాడు. ఇప్పటివరకు తన భార్యను కాపురానికి పిలుచుకుపోలేదని పలుమార్లు పెద్ద మనుషుల ద్వారా పంచాయతీ చేసినా కూడా ఒప్పుకోలేదని బాధితురాలు చెప్పినది. ఈ మేరకు బాధితురాలు ప్రియాంక అమె తల్లిదండ్రులు ప్రొద్దుటూరు ఏ ఎస్ పి విభూ కృష్ణ గారిని ఆశ్రయించినారు. బాధితురాలు ప్రియాంక భర్త భరత్ కుమార్ అతని కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడమైనది. ఈ ఫిర్యాదు మేరకు ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.మధుసూదన్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

మయూరీ యాజమాన్యం సిఎస్ఐ హైస్కూల్ యాజమాన్యంతో చేసుకున్న లీజు ఒప్పందాలను రద్దు చేయాలి

-సిఎస్ఐ ఎయిడెడ్ హైస్కూల్‌ను పరిరక్షించాలి.

-కలెక్టరేట్ పిజిఆర్ఎస్ లో డీఆర్వోకు సిపిఐ వినతి..

సలాం ప్రొద్దుటూరు (కడప): మయూరి బేకరీ యాజమాన్యం సిఎస్ఐ స్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల ఆట స్థలం లో కట్టడాల లీజు ఒప్పందాలను రద్దు చేయాలని, ఎయిడెడ్ హైస్కూల్‌ను అన్ని విధాలుగా పరిరక్షించి, అభివృద్ధి చేయాలని సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ డిమాండ్ చేశారు..సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో జిల్లా రెవెన్యూ అధికారి కె.మల్లికార్జునుడు, జిల్లా విద్యాశాఖ అధికారి యస్ .శంషుద్దీన్ లకు సిపిఐ నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి ఎన్. వెంకట శివ మాట్లాడుతూ 148 సంవత్సరాల చరిత్ర కలిగిన సి.ఎస్.ఐ ఎయిడెడ్ హైస్కూల్ ప్రస్తుతం అనేక సమస్యలతో సతమతమవుతోందన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన ఈ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం, సంబంధిత యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాల ప్రాంగణంలోని స్థలాలను కమర్షియల్ లీజులకు ఇవ్వడం వల్ల విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కమర్షియల్ లీజులకు సంబంధించిన ఒప్పందాలపై సమగ్ర విచారణ జరిపి, మయూర బేకరీ యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, శాశ్వత నియామకాలు జరిగే వరకు విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. సీఎస్ఐ యాజమాన్యం నియమించలేకపోతే ప్రభుత్వమే నియమించి విద్యార్థులకు చదువు చెప్పించాలన్నారు. తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ఆటస్థలం, ఇతర మౌలిక వసతులను మెరుగుపరచాలన్నారు. ఈ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలను ఐలోపేతం చేసే చర్యలను వెంటనే చేపట్టాలన్నారు.సి. ఎన్.ఐ ఎయిడెడ్ హైస్కూల్ ఆస్తులను విద్యా అవసరాలకే వినియోగిస్తూ, పాఠశాలను పరిరక్షించి అభివృద్ధి చేయాలన్నారు. అడ్డగోలుగా నిర్మిస్తున్న కమర్షియల్ కాంప్లెక్స్ కు సంబంధించిన మెటీరియల్ ఇసుక ,సిమెంటు, ఇనుప కడ్డీలు తదితర సామాగ్రి సిఎస్ఐ స్కూలు తరగతుల వద్ద ఆఫీస్ రూమ్ వద్ద, దారిలో, ఆట స్థలాల్లో విచ్చలవిడిగా స్కూలు వాతావరణానికి విద్యార్థులకు అడ్డంకిగా ఉన్నాయని వెంటనే వాటిని తొలగించాలన్నారు. సిఎస్ఐ స్కూల్ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, లేకపోతే ప్రజా ఉద్యమంగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు యేసు రత్నం, భాగ్యలక్ష్మి, వెంకటసుబ్బయ్య, సుబ్బరాయుడు సిఎస్ఐ స్కూల్ పరిరక్షణ సమితి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు రమేష్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపిన బేపారి జాకిర్

సలాం ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ బాధ్యతలను అధికారికంగా స్వీకరించిన అధ్యక్షుడు రోటేరియన్ కొవ్వూరు రమేష్ రెడ్డి , కార్యదర్శి రోటేరియన్ గాండ్లూరు శ్రీధర్ శర్మ కు రాష్ట్ర బోర్డు సభ్యులు బేపారి జాకిర్ అహ్మద్ కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు . "స్వార్థానికి అతీతంగా సేవ" అనే గొప్ప సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పదవీకాలం అత్యంత విజయవంతంగా ,ప్రభావవంతంగా సాగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

ప్రొద్దుటూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ పై చర్యలు తీసుకోవాలి

– DYFI జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్.

సలాం ప్రొద్దు టూరు (కడప): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆర్ఎంపీ క్లినిక్ కేంద్రాల పై తనిఖీలు నిర్వహించడంలో,చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రొద్దుటూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ గీతా పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేసారు.సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు డీఆర్వో మల్లికార్జున కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా అంతట ఆర్ఎంపీ క్లినిక్ ల పై అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని నిబంధనలు పాటించని వాటి పై చర్యలు చేపడుతున్నారని కానీ ఒక్క ప్రొద్దుటూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ గీతా మాత్రం ఎక్కడా అమె పరిధిలోని ఆర్ఎంపీ క్లినిక్ ల పై తనిఖీలు నిర్వహించడం కానీ,చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు అన్నారు.దీనిని బట్టి చూస్తే నిబంధనలు ఆర్ఎంపీ క్లినిక్ లపై ఆమె మమకారం అర్థం అవుతున్నదని అన్నారు.పబ్లిక్ గా ఇంజక్షన్లు వేయడం,ఆక్సిజన్ సిలిండర్ లు ఏర్పాటు చేసుకోవడం,క్రిక్రిప్షన్ లు రాయడం,స్కానింగ్ సెంటర్ల కు రెఫర్ చేయడం వంటివి జరుగుతున్నా ఆమెకు కనిపించడం లేదా కనిపించినా కనిపించనట్టు నటిస్తున్నారా అని ప్రశ్నించారు.ప్రజల ప్రబల కంటే ఆర్ఎంపీ క్లినిక్ నిర్వాహకుల బాగోగులే ముఖ్యమా అన్నారు.అధికారుల ఆదేశాలను సైతం లెక్క చేయకుండా ఎవరు ఏమి నన్ను ప్రశ్నించలేరూ అని నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణం అన్నారు.ఇంచార్జీ డీఎంహెచ్ఓ వారికి ఫిర్యాదు చేస్తే అయన పట్టించుకునే పరిస్థితి కనపడటం లేదన్నారు.తక్షణమే కలెక్టర్ గారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుముకుంటున్న ప్రొద్దుటూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ గీతా పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గండి.సునీల్,నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

కడప నియోజకవర్గం అర్జీలు స్వీకరణ

సలాం ప్రొద్దుటూరు: కడప లోనీ హరిత హోటల్ లో సోమవారం కడప పార్లమెంటు జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ ఆధ్వర్యంలో కడప నియోజకవర్గం అర్జీలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటు సమన్వయ సమాచార కమిటీ ప్రొద్దుటూరు నుంచి రామారావు ,మురళి ,విజయ్, జమ్మలమడుగు ఇన్చార్జ్ డాక్టర్ నాగార్జున , అబ్బర్వ్ చిలకం మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

అయోధ్య పాపాల భైరవులను హిందువులే శిక్షించాలి

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్

సలాం ప్రొద్దుటూరు (కడప): దొంగ జపం చేస్తూ దొంగ భక్తి నటిస్తూ అయోధ్యలోని రామ మందిరంలో విచ్చలవిడిగా జరుగుతున్న వేలకోట్ల రూపాయల దోపిడీ సూత్రధారులైన పాపాల భైరవులు ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, భారతీయ జనతా పార్టీలను హిందువులు స్వయంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ పిలుపునిచ్చారు. కడపలోని తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయోధ్యలో రాముడి దేవాలయ నిర్మాణం మొదలుకొని అక్కడి పరిపాలన సభ్యుల నియామకం, పరిపాలన, ఆలయ హుండీ ఆదాయం, లెక్కింపు, నిర్వహణ వ్యవహారాలను స్వయంగా పర్యవేక్షిస్తున్న నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సుమారు 5,000 కోట్ల రూపాయల దోపిడీకి పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. హిందువుల సంరక్షకులుగా, హిందూ మత ప్రతినిధులుగా భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న మత విద్వేష భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలు బాబ్రీ మసీదును విధ్వంసం చేసి అక్కడ రామాలయ నిర్మాణాన్ని చేపట్టినట్లు ప్రకటించుకున్నారన్నారు. రాముని పేరిట చేస్తున్న రాజకీయం పూర్తిగా కుండబద్దలు కొట్టినట్లు ఇటీవల జరిగిన దోపిడీ వ్యవహారం ద్వారా బహిర్గత మైందన్నారు. ఈ విధంగా అనాదిగా హిందూ మతాన్ని, హిందువులను ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, భారతీయ జనతా పార్టీ, విశ్వహిందూ పరిషత్ పూర్తిగా మోసం చేస్తున్నారన్నారు. ఆలయ సంపద ను దోపిడీ చేయడంలో వారందరూ సూత్రధారులేనని ధ్వజమెత్తారు. భారతదేశాన్ని పరిపాలించిన బాబర్, హుమయున్, ఔరంగాజేబు, గజిని కూడా కొల్లగొట్టని విధంగా దేవుడి సొమ్మును దోపిడీ చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ దేనన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం గా ప్రసారం చేస్తూ ఉత్తర్ప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో దేవుడు సొమ్ము దోపిడీలో కీలక పాత్ర పోషించినట్లు అక్కడి ప్రజలు స్వయంగా ఆరోపిస్తున్నారు అన్నారు. హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలను చూపిస్తూ, ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొడుతూ మతోన్మాదం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, భారతీయ జనతా పార్టీ మత విద్వేషానికి కాలం చెల్లిందన్నారు. ఈ దోపిడీతో మత విద్వేష రాజకీయాలు చేస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి బండారం పూర్తిగా బహిర్గత మైందన్నారు. దొంగ జపం చేస్తూ, దొంగ భక్తి నటిస్తూ హిందువులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల ఓట్లు తీసుకోవడంతో పాటుగా వారు రాముడి పేరిట నమర్పించిన కానుకలు, నగదును కూడా దోపిడీ చేయడం సిగ్గుచేటన్నారు. ఔరంగజేబు, బాబర్, హ్యూమన్ ను విలన్ గా చూపిస్తున్న ఈ దొంగ పాలకుల అసలు రూపం హిందువులు తెలుసుకొని ఆగ్రహ వేషాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. అనదిగా హిందువులను దోచుకుంటున్న ఈ ఘరానా దొంగల గుట్టు ప్రజలకు పూర్తిగా తెలిసిపోయింద న్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారం వెలగబెడుతున్న ఈ దొంగ ప్రభుత్వాలు, వారి సారథులు కేవలం రాముడి సంపద దోపిడీపై సిట్ ను ఏర్పాటు చేసి, సామాన్య ఉద్యోగులను మాత్రమే దోపిడికి బాధ్యులు చేయడం దారుణ మన్నారు. ఈ దోపిడీ, కుంభకోణంలో అసలు సూత్రధారులు వెల్లడి కావాల్సి ఉందని తెలిపారు. అన్నీ తానై నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ విష్ణు మోహన్ భగవత్, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్య నాథ్ మాత్రమేనన్నారు. ముందు వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారం దొంగల చేతుల్లో ఉంది కాబట్టి, శిక్ష నుంచి వారు తప్పించుకోకుండా హిందువులే స్వయంగా మహాపరాధం చేసిన ఈ దొంగ పాలకులకు కఠినంగా శిక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మయానా రహమతుల్లా ఖాన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో పదవుల కోసం జూలై 1న బయోడేటా స్వీకరణ

-పార్టీ కోసం చేసిన సేవల ఆధారంగానే అవకాశాలు మాదాసు మురళీ

సలాం ప్రొద్దుటూరు: జనసేన పార్టీ అధినేత పవన్‌హో ఆశయాలకు అనుగుణంగా పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్తలకు వివిధ స్థాయిల్లో బాధ్యతలు అప్పగించే ప్రక్రియ చేపట్టినట్లు జనసేన కడప పార్లమెంటు నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సభ్యుడు మాదాసు మురళీ తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరులోని నందిని క్లాత్ మార్కెట్‌లో జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లా కేంద్రం కడపలోని హరిత హోటల్‌లో జూలై 1 బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పార్టీ పదవులపై ఆసక్తి ఉన్న ఔత్సాహికుల నుంచి బయోడేటాలను స్వీకరిస్తామని తెలిపారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు వివిధ బాధ్యతల కోసం ఈ వివరాలను సేకరిస్తున్నట్లు చెప్పారు.పార్టీలో ఎవరి సిఫారసులతోనూ పదవులు రావని, పార్టీ అధినేత తీసుకునే నిర్ణయమే అంతిమమని మాదాసు మురళీ స్పష్టం చేశారు. తాము కేవలం ఔత్సాహికుల వివరాలను పార్టీ అధిష్ఠానానికి అందించే బాధ్యతను మాత్రమే నిర్వహిస్తున్నామని తెలిపారు.గత 13 సంవత్సరాలుగా పార్టీ కోసం చేసిన సేవలు, కార్యక్రమాల వివరాలు, సంబంధిత ఫోటోలు, ఇతర ఆధారాలతో పాటు బయోడేటాను సమర్పించాలని ఆయన కోరారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు లభించేలా ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో జనసైనికులు అల్లం చంద్రశేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిని కలిసిన నూతన కమిటీ

-అధ్యక్షులు డాక్టర్ రమణయ్య

కడప కడప జిల్లా ప్రధమ చికిత్స కేంద్రాల సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహా రెడ్డి ని మర్యాదా పూర్వకంగా కలిసి నూతన కమిటీ అధ్యక్షులురమణ య్య మాట్లాడుతూ మా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వర్యులతో, వైద్య శాఖా మంత్రి వర్యులు తో మాట్లాడి మాకు న్యా యం చేయాలని కోరారు నూతన కమిటీ సభ్యులు మీ మద్దతు మాకు బలం మా లక్ష్యం ఆర్.ఎం.పి ల సంక్షేమం అని కమిటీ సభ్యులు తెలుగుదేశం నాయకుని కి తెలియజేశారు.

అయూబ్ ఖాన్‌కు హోంమంత్రి అవార్డు

కడప మత్తు పదార్థాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో, గంజాయి కట్టడిలో ప్రతిభ చూపిన కడప జిల్లా ఈగల్ హెడ్ కానిస్టేబుల్ పి. అయూబ్ ఖాన్కు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రశంసాపత్రం అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ పి షెల్కే నచికేత్వశ్వనాథ్ అయూబ్ ఖాన్ కు ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమం మంగళవారం జరిగింది.

ముద్దాయిపై హత్య కేసు నమోదు

కడప లింగాల మండలం లోపట్నాతల గ్రామంలో గురువా రం సాయంత్రం బాలిక నిత్యిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బాధితురాలు సృజన శ్రీ ఫిర్యాదు మేరకు, ముద్దాయి స్వాతిపై హత్య కేసు నమోదు చేసినట్లు డీఎస్ పి మురళి నాయక్ తెలిపారు. సీసీ ఫుటేజ్, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సహాయంతో విచారణ జరుగుతోంది. సేకరించిన ఆధారాలను ఫోరెన్సిక్ ల్యాబ్ కి పంపించారు.

ప్రొఫెసర్ డా. ఎస్.పీ. వెంకట రమణ కన్నుమూత

కడప యోగి వేమన విశ్వవి ద్యాలయం జంతుశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎస్.పీ. వెంకట రమణ, మూత్రపిండాల వైఫ ల్యం, గుండెపోటుతో కడ పలోని వేదాంత ఆసుప త్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. అయన మృతితో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పలువురు అధ్యాపకులు, మాజీ విద్యార్థులు అయన సేవలను స్మరించుకుంటూ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అయన మృతి విద్యారంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

-జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

కడప ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 185 కేసులు నమోదు చేసి, రూ. 41,890 జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్.పి తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని జిల్లా ఎస్.పి సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని , రాంగ్ రూట్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థ వంతంగా అమలు చేయాలి

-డీఆర్వో మల్లికార్జునుడు

కడప ప్రత్యే క ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గద ర్శకాల ప్ర కారం క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహిం చాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) మల్లికా ర్జునుడు ఏఈఆర్ఓలకు సూచించారు.శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నిర్వహ ణపై ఇటీవల ఎంపికచేసిన ఏఈఆర్ఓలకు శిక్షణా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా డీఆర్వో మల్లికా ర్జును డితో పాటు డిప్యూటీ కలె క్టర్లు హరిప్రసాద్, రంగస్వా మి పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా డీఆర్వో మాట్లా డుతూఓటరు జాబితా ప్రత్యేక సవరణలో ప్రతి దశను ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల మేరకు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్‌మరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటలీకరణ ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి భారత పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు చేరకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాల న్నారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ అనంతరం వచ్చే అభ్యం తరాలు, దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్క రించా లని, అవసరమైన చోట విచారణ నిర్వహించి తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఆధార్‌ను కేవలం గుర్తింపు పత్రంగానే పరిగణించాలని, జనన తేదీ లేదా నివాస ధ్రువీకరణకు అది ఆధారం కాదని ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించారు. శిక్షణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, పత్రాల పరిశీలన, మ్యాపింగ్, నోటీసుల జారీ, విచా రణలు, తుది ఓటరు జాబితా ప్రచురణ తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి..!

-ఏఈఆర్ఓలకు డీఆర్వో మల్లికార్జునుడు దిశానిర్దేశం

కడప, : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) మల్లికార్జునుడు ఏఈఆర్ఓలకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నిర్వహణపై ఇటీవల ఎంపికచేసిన ఏఈఆర్ఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్వో మల్లికార్జునుడితో పాటు డిప్యూటీ కలెక్టర్లు హరిప్రసాద్, రంగస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో ప్రతి దశను ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల మేరకు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్‌మరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటలీకరణ ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి భారత పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు చేరకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ అనంతరం వచ్చే అభ్యంతరాలు, దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, అవసరమైన చోట విచారణ నిర్వహించి తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఆధార్‌ను కేవలం గుర్తింపు పత్రంగానే పరిగణించాలని, జనన తేదీ లేదా నివాస ధ్రువీకరణకు అది ఆధారం కాదని ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించారు. శిక్షణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, పత్రాల పరిశీలన, మ్యాపింగ్, నోటీసుల జారీ, విచారణలు, తుది ఓటరు జాబితా ప్రచురణ తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.

విద్యార్థుల భద్రత, పరిశుభ్రత, నాణ్యమైన సేవలపై రాజీ లేదు

మదనపల్లి, : శనివారం మదనపల్లి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో... సోషల్ వెల్ఫేర్, టీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ శాఖలు, అంబేద్కర్ గురుకులాల జిల్లా సమన్వయ అధికారులతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన వసతి, ఆహారం, పరిశుభ్రత, భద్రత, విద్యా ప్రమాణాలు కల్పించే దిశగా పలు ఆదేశాలు జారీ చేశారు. వసతి గృహాలు, గురుకులాల్లో ప్రభుత్వం సూచించిన విధంగా "ముస్తాబు కార్యక్రమం" సమర్థవంతంగా అమలు చేయాలని, పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బయట ఆహారాన్ని పూర్తిగా నిషేధించాలని స్పష్టం చేశారు. ప్రతిరోజూ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించి ఫుడ్ టేస్ట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. వంటశాలలు, డైనింగ్ హాల్స్, హాస్టల్ ప్రాంగణాల్లో పరిశుభ్రత పాటించాలని, వంట సిబ్బందికి పోషకాహారం, వంట విధానాలు, పరిశుభ్రతపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి హాస్టల్‌లో తాగునీటి నాణ్యతను రెండు స్థాయిల్లో పరీక్షించాలని, ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు వేగవంతం చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్‌తో శుభ్రపరచాలని సూచించారు. నీటి పరీక్షలు, ట్యాంకుల శుభ్రత రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుధ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విద్యుత్, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. అవసరమైన ఎస్‌టీఎం మరుగుదొడ్ల వివరాలను సమర్పించి, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...!

-ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ డా. రవిబాబు

కడప, : జిల్లాలో ఆదివారం (జూన్ 28) నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఇన్‌చార్జి అధికారి డాక్టర్ రవిబాబు పిలుపునిచ్చారు. శనివారం తన కార్యాలయంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పుట్టినప్పటి నుంచి ఐదేళ్లలోపు 2,37,527 మంది చిన్నారులు పోలియో చుక్కలకు అర్హులుగా గుర్తించామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర హైరిస్క్ ప్రాంతాల్లో ప్రత్యేక పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనే వైద్యాధికారులు, సూపర్వైజర్లు, వ్యాక్సినేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, అవసరమైన పోలియో వ్యాక్సిన్, బ్యానర్లు, ఇతర సామగ్రిని అన్ని ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేశామని వెల్లడించారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచే పోలియో చుక్కల పంపిణీ ప్రారంభమవుతుందని తెలిపారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి ఇన్‌చార్జి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కలు వేసిన వివరాలను ఆధార్ లేదా ఏబీహెచ్ఏ ఐడీ ఆధారంగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని, అందువల్ల తల్లిదండ్రులు పిల్లల ఆధార్‌ను వెంట తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే పోలియో చుక్కలు వేసిన పిల్లలకు కూడా మళ్లీ చుక్కలు వేయించడం తప్పనిసరి అని తెలిపారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. "పోలియో నుంచి శాశ్వత రక్షణకు రెండు పోలియో చుక్కలే మార్గం" అని పేర్కొంటూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీపీఎంఓ మహమ్మద్ తహర్, ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్ డాక్టర్ అరెఫుల్లా, డీఈఎంఓ భారతి, ఎస్‌వో రమేష్ రెడ్డి, సీహెచ్‌వో మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

"విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా... గార్ల ముదివీడుకు ప్రత్యేక బస్సు!"

-మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం.

అన్నమయ్య జిల్లా । రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని గొర్ల ముదివీడు ఉన్నత పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు చాలాకాలంగా రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన ం క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకున్న వెంటనే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు అత్యంత వేగంగా స్పందించి, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. వారి చొరవతో గొర్ల ముదివీడు ఉన్నత పాఠశాల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయబడింది. ఇకపై ఈ బస్సు నిత్యం గొర్ల ముదివీడు మార్గంలో ప్రయాణిస్తూ విద్యార్థులకు సురక్షితమైన, సమయపాలనతో కూడిన రవాణా సౌకర్యాన్ని అందించనుంది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యార్థులు, విద్యార్థినులు ఇకపై రవాణా ఇబ్బందులు లేకుండా పాఠశాలకు చేరుకునే అవకాశం లభించింది. అదే సమయంలో గ్రామ ప్రజలకు కూడా ఈ ప్రత్యేక బస్సు ఎంతో ఉపయోగకరంగా మారింది. ప్రత్యేక బస్సు గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు హర్షాతిరేకాలతో బస్సుకు పూలదండలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే నాయకత్వాన్ని కొనియాడారు. "విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు" అనే లక్ష్యంతో పనిచేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చొరవ మరోసారి ప్రజల ప్రశంసలు అందుకున్నారు .

కాంగ్రెస్ పాలనలో కదలని రోడ్డు పనులు..నార్కట్ పల్లి లో అఖిలపక్ష కమిటీ సమరశంఖం!

నకిరేకల్ నార్కట్పల్లి మండలంలో అనంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు టిఆర్ఎస్ బిజెపి సిపిఐఎం సిపిఐ టిడిపి భీమ్ ఆర్మీ టిఆర్ఎస్ మాల మహానాడు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేయడమైనది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 30 నెలలు అవుతున్న ఇంతవరకు రోడ్డు పనులు ఒక తట్ట మట్టి కూడా వేయలేదని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత మండలంలో ఏం పని చేయకుండా కాలం గడుపుతున్నాడని, రెడ్డయ్య కంపెనీ నుండి లారీ సంఘం వరకు ఉన్న రోడ్డును ఇరు వైపుల తవ్వి , గుంతల మాయం చేశారు. రోడ్డు మధ్యలో కరెంటు స్తంభాలు వేసి లైట్లు మర్చిపోయినారు.నిత్యం ప్రజలు దుమ్ము దూళితో వ్యాపారస్తులు అనారోగ్యంతో ఊపిరితిత్తులు చెడిపోతున్నాయి ఎంతో తీవ్రమైనటువంటి ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే మంత్రి పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంపటి శ్రీనివాస్, టిడిపి జిల్లా నాయకులు లింగాల యాదయ్య, భీమ్ ఆర్మీ జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి నాగరాజ్, టిఆర్ఎస్ కవిత, చిరుమర్తి ఉపేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లి పరమేష్, ఎంపీటీసీ దుబ్బాక శ్రీధర్, కోఆప్షన్ నెంబర్ వాజిద్, ఎస్సీ సెల్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిరుమర్తి సైదులు, పట్టణ సిపిఎం నాయకులు ఆమనగంటి ఐలయ్య కొప్పు శ్రవణ్, జిల్లా మహిళా నాయకురాలు జాల యాదమ్మ, టిడిపి జిల్లా నాయకులు చింతా లక్ష్మణ్, మండల నాయకులు బొబ్బలి మల్లేష్, బిజెపి నాయకులు పాలకుర్తి రమేష్, సోముల రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలి.. డీఎస్పీలతో డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ : తెలంగాణ పోలీసు శాఖలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) హోదా నుంచి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా పదోన్నతి పొందిన 36 మంది అధికారులకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, యూనిట్లలో పోస్టింగ్‌లు కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సీవీ ఆనంద్, డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదని, అంతకుమించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించే అవకాశం అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సత్వరమే గుర్తించి, చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా పనిచేయాలని, ప్రజలకు చేరువయ్యే అధికారులుగా మంచి పేరు తెచ్చుకోవాలని డీజీపీ సూచించారు.కాగా సీఐల నుండి డీఎస్పీలుగా పదోన్నతి పొందిన వీరికి లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోస్టింగ్స్ కాకుండా ఇతర విభాగాల్లో తమ సేవలను నిర్వహించనున్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్..

న్యూడిల్లీ: : పెన్ను పట్టిన,వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్నలిస్ట్ లిస్తులే.!సుప్రీం కోర్ట్. ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు,అక్రమ సంపాదన దందాలు చేసే వారు,వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరావు:సుప్రీం కోర్ట్..శాటిలైట్ ఛానెల్స్, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్,ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని,వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై,అట్టి పోలీస్ లపై వేట తప్పదు.సుప్రీం కోర్ట్...

చరిత్రాత్మక ప్రాజెక్టుగా మూసీ పునరుజ్జీవం

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధిని, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చే చరిత్రాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.నగరానికి కొత్త జీవం పోసేలా, పర్యావరణ పరిరక్షణతోపాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఈ ప్రాజెక్టు రూపు దిద్దుకుంటోందన్నారు. భూ సేకరణ, పునరావాసం తదితర అంశాలపై సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో సోమవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ ప్రాజెక్టు ఒక అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదని, ఇది భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన, పర్యావరణహితమైన జీవన వాతావరణాన్ని అందించే సంకల్పమని వివరించారు. మూసీ నది కాలుష్యంతో ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వరదల సమయంలో పరివాహక ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుందని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియలో మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలని అధికారులకు సూచించారు. సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఎండీ ఈ.వి.నర్సింహారెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండల కేంద్రంలో 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో వివో మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ జిల్లా బ్యూరో:: చిగురుమామిడి మండల కేంద్రంలో 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భవన నిర్మాణం త్వరితగతిన నాణ్యవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని పొన్నం ప్రభాకర్ మహిళలకు సూచించారు. గ్రామాల్లో సామూహిక భోజనాలు, ఫంక్షన్ల్ కోసం స్టీలు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశామని, వాటిని వినియోగించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల సమావేశాలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని అన్నారు. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ూ×= ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఇంటింటికీ కొనసాగుతున్న ూ×= ఓటరు సవరణ ప్రక్రియను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (దీూలు), బూత్ లెవల్ ఏజెంట్లు (దీూలు)తో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. 2002 మరియు 2025 ఓటరు జాబితాలను ప్రామాణికంగా తీసుకుని అర్హులైన ప్రతి ఓటరుకి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి, ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన షత్రాలతో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఆర్డిఓ శర్మిల, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్. లక్ష్మణ్ నాయక్

కొమురం భీం ఆసిఫాబాద్ : : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్. లక్ష్మణ్ నాయక్ జిల్లాలో అక్రమ మద్యం, బెల్ట్ షాపులు, గుడుంబా నిర్మూలనే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. లైసెన్స్ పొందిన మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో గుడుంబా తయారీ, గంజాయి సాగుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నిర్మూలిస్తామని తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖను మరింత బలోపేతం చేసి అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్. లక్ష్మణ్ నాయక్ తెలిపారు. జిల్లాలో బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడతామని, గుడుంబా తయారీ, విక్రయాలపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.లైసెన్స్ పొందిన మద్యం దుకాణాల యజమానులు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో గుడుంబా తయారీతో పాటు గంజాయి సాగు, రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నిర్మూలించే దిశగా ఎక్సైజ్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ప్రజలు కూడా అక్రమ మద్యం, గుడుంబా, గంజాయి వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారాన్ని ఎక్సైజ్ శాఖకు అందించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నల్గొండ జిల్లా మంత్రివర్యులు శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వైద్య విద్యార్థికి విద్య కోసం భరోసా

నల్గొండ జిల్లా బ్యూరో : నల్గొండ జిల్లా కేంద్రంలో తన నివాసంలో సోమవారం ఉదయం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యనే అభ్యసించుచున్న రాజేష్ కి సినీ ఫోటోగ్రఫీ రోడ్ల భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అతని చదువు కోసం నేను ఉన్న అని ధైర్యాన్ని ఇచ్చి విద్యార్థికి అండగా నిలిచారు ఈ కార్యక్రమంలో విద్యార్థి మాట్లాడుతూ చాలా మంత్రి నాకు సహాయం చేసినందుకు రుణపడి ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ చైర్మన్ దర్శనం అమృత రాజు తదితరులు పాల్గొన్నారు

నడి రోడ్డుపై కారును వెంబడిస్తూ పోకిరీల హల్చల్

హైదరాబాద్ : హైదరాబాద్ నగర శివారులోని ఘట్కేసర్ నుండి బోడుప్పల్ హైవే మీద అర్ధరాత్రి వేళ పెళ్లికి వెళ్లి కారులో వస్తున్న కుటుంబాన్ని బైక్‌లపై వెంబడిస్తూ, భయభ్రాంతులకు గురిచేసిన పోకిరీలు. కారు డ్యాష్ క్యామ్‌లో రికార్డైన దృశ్యాలు. కారులో మహిళలు, చిన్నారులు ఉన్నారని గమనించి, మరింత రెచ్చిపోయిన ఆకతాయిలు. బైక్‌లను కారుకు అడ్డంగా తిప్పుతూ, కేకలు వేస్తూ భయపెట్టే ప్రయత్నం చేసిన యువకులు. దీంతో భయభ్రాంతులకు గురైన కారులోని మహిళలు, చిన్నారులు. నడిరోడ్డుపై ఇంతలా రెచ్చిపోతున్నా పట్టించుకునేవారు లేరా.. లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నెటిజన్లు.

ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యత తో నిర్ణీత గడువు లోగా చట్ట పరిధిలో పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.

వైస్సార్ కడప : వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖీ మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 125 ఫిర్యాదులు **PGRS** కు వచ్చాయి. **PGRS** కార్యక్రమానికి విచ్చేసిన వృద్ధులు, దివ్యాంగుల వద్దకే జిల్లా ఎస్పీ వెళ్లి ఫిర్యాదు లను స్వీకరించారు. చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోవు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ డి. ఎస్పీ శ్రీ ఎన్. సుధాకర్ గారు, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి ఘన స్వాగతం

ప్రొద్దుటూరు : ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఉదయం ప్రొద్దుటూరు ఆర్‌డబి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథికి ఘన స్వాగతం లభించింది. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్సీ ఐచ్చల పుల్లయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లపోతుల నాగరాజు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జకీర్ హుసేన్, స్థానిక నాయకులు రాఘవరెడ్డి, కొండారెడ్డి, శివచంద్రరెడ్డి, కుతుబుద్దీన్ తదితరులు ఉన్నారు.

సెప్టెంబరు నెల శ్రీవారి దర్శన కోటా విడుదల షెడ్యూల్ ఖరారు

తిరుమల : సెప్టెంబరు నెలకు సంబంధించిన తిరుమల శ్రీవారి వివిధ దర్శనాలు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి లక్కీడిప్ ఆర్జిత సేవా టికెట్ల నమోదు ప్రారంభం. జూన్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన వారు జూన్ 22 మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లు; మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్ల కోటా విడుదల. ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్లు; ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు; మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారి ఉచిత ప్రత్యేక దర్శన టోకెన్లు విడుదల. ఉదయం 10 గంటలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు; మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల కోటా ఆన్‌లైన్‌లో విడుదలవుతాయి. భక్తులు అధికారిక వెబ్‌సైట్ **https://ttdevasthanams.ap.gov.in** ద్వారా మాత్రమే ఈ టికెట్లు, గదుల బుకింగ్ చేసుకోవాలని టీటీడీ కోరింది.

దమ్ముంటే రండి.. ఆధారాలతో నిరూపిస్తా!: ఎంపీ అవినాష్ రెడ్డికి ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి బహిరంగ సవాల్

పులివెందుల : ప్రజాధనం వృధా అంటూ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్థానిక ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి తీవ్రంగా స్పందించారు. "దమ్ముంటే రండి.. అవినీతిని ఆధారాలతో సహా నిరూపిస్తా" అంటూ ఎంపీకి ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. గత ఐదేళ్ల మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో ఎవరు ఎంతెంత కమిషన్లు తిన్నారో తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా పులివెందుల మెడికల్ కాలేజీ నిర్మాణంలో భారీ కంకర కుంభకోణం జరిగిందని.. కేవలం 3 కిలోమీటర్ల దూరంలో కంకర అందుబాటులో ఉన్నా, కమిషన్ల కోసం ఎంపీ బంధువులు, ప్రవీణ్ బ్యాచ్ కలిసి 40 కిలోమీటర్ల దూరం నుండి తోలించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాదే స్వయంగా తన వద్ద కన్నీళ్లు పెట్టుకుని, నమ్మి అప్పులపాలయ్యానని బాధపడ్డాడన్నారు. సచివాలయాలు, జగనన్న కాలనీల నిర్మాణాల్లో వందల కోట్ల కమిషన్లు వెళ్లాయని, ఇందులో పల్లె పల్లె నాయకులతో పాటు తాను కూడా ఒక బాధితుడినేనని పేర్కొన్నారు. టిడిపి నాయకుడు టీటెక్ రవి నిరంతరం ప్రజా సేవ చేసే వ్యక్తి అని, ఆయన అవినీతిపరుడు కాదని స్పష్టం చేశారు. ఒక బాధ్యతాయుతమైన ఎంపీ స్థానంలో ఉండి అబద్ధాలు మాట్లాడటం తగదని, పద్ధతి మార్చుకోవాలని విశ్వనాథ రెడ్డి హితవు పలికారు.

తలసేమియా బాధితులకు అండగా రక్తదాన శిబిరం: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

గాలివీడు : అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం కేంద్రంలోని బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల కోసం శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు ప్రతి నెలా రక్తం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడటం ఆవేదన కలిగిస్తోందన్నారు. సమాజంలో ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేస్తే ఎంతోమంది ప్రాణాలు నిలబెట్టవచ్చని పేర్కొన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, దానికి ప్రత్యామ్నాయం లేదని, ఒకరు ఇచ్చే ఒక యూనిట్ రక్తం మరొకరి జీవితంలో కొత్త ఆశలను నింపగలదని అన్నారు. రక్తదానం అనేది కేవలం ఒక సేవా కార్యక్రమం మాత్రమే కాదని, ప్రాణాలు కాపాడే మహోన్నత యజ్ఞమని కొనియాడారు. తలసేమియా బాధితులకు నిరంతరం రక్తం అవసరమవుతున్నందున యువత, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాలివీడు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు స్థానిక యువకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: మంత్రి కొలుసు పార్థసారథికి వినతి

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం ఆర్‌డబి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు తగిన సామాజిక భద్రత కల్పించడంతో పాటు, అర్హులైన పాత్రికేయులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఈ సందర్భంగా మంత్రిని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి కొలుసు పార్థసారథి సానుకూలంగా స్పందిస్తూ.. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అన్ని ప్రధాన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక నియోజకవర్గ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసిన మైదుకూరు పోలీసులు

మైదుకూరు మైదుకూరు పట్టణంలో జరిగిన ఓ హత్య కేసులో నిందితుడిని పోలీసులు శనివారం అరెస్టు చేసి, అతని వద్ద నుండి హత్యకు ఉపయోగించిన పదునైన మచ్చుకత్తిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. మైదుకూరు టౌన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన సంపంగి నాగేంద్ర (అలియాస్ నాగేంద్ర బాబు అలియాస్ పెద్ద షకీలా), అదే కాలనీకి చెందిన గాలి సుదర్శన్ రెడ్డి (22) కుటుంబ సభ్యులను, ముఖ్యంగా అతని తల్లిని పదేపదే అసభ్య పదజాలంతో దూషిస్తూ అవమానకరంగా వేధించేవాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుదర్శన్ రెడ్డి, నాగేంద్రను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 7వ తేదీ తెల్లవారుజామున మైదుకూరు పట్టణంలోని శ్రీరాముల ఆలయం ముందర అరుగుపై నిద్రిస్తున్న నాగేంద్రపై సుదర్శన్ రెడ్డి మచ్చుకత్తితో దాడి చేసి దారుణంగా హత్య చేసి పారిపోయాడు. మృతుని తమ్ముడు నాగేంద్ర ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైదుకూరు పోలీసులు కేసు నమోదు చేశారు. మైదుకూరు రూరల్ సీఐ కె. రమణారెడ్డి అధ్వర్యంలో ఎస్ఐలు కె. చిరంజీవి, కత్తి వెంకటరమణ, ఏఎస్ఐ శివప్రసాద్ మరియు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం నిందితుడి కోసం గాలింపు చేపట్టింది. ఈ క్రమంలో మైదుకూరు-పోరుమామిళ్ల రోడ్డులోని ఎర్రచెరువు సమీపంలో పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన నిందితుడు గాలి సుదర్శన్ రెడ్డిని వెంబడించి పట్టుకున్నారు. నిందితుడిని విచారించి, హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని రికవరీ చేశారు. సమర్థవంతంగా పనిచేసి నిందితుడిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి: తహసీల్దార్ విజయ్‌కుమారి

చెన్నూరు : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకతతో, నిష్పాక్షికంగా నిర్వహించి అర్హులైన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ప్రధాన లక్ష్యమని మండల తహసీల్దార్ విజయ్‌కుమారి తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అసిస్టెంట్ల (బీఎల్ఏలు), వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలు ఎలాంటి అపోహలకు, భయాందోళనలకు గురికావద్దని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని స్పష్టం చేశారు. ఈ నెల 15వ తేదీ (సోమవారం) నుంచి ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభం కానుందని.. ఈ సర్వేలో మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డబుల్ ఓట్లను మాత్రమే నిబంధనల ప్రకారం తొలగిస్తామని వివరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు, కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ప్రక్రియ సాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు, బీఎల్ఏలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వీఆర్వో వెంకటశివ, కంప్యూటర్ ఆపరేటర్ శివకుమార్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలి: మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ధ్వజం

పులివెందుల : శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన ర్యాలీ భారీగా విజయవంతం కావడంతో తట్టుకోలేకనే టీడీపీ నాయకులు దిక్కుతోచని స్థితిలో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని పులివెందుల మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మండిపడ్డారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నిజాయితీపరుడని, టీడీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలపై ప్రమాణానికి సిద్ధమని సవాల్ విసిరినా వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణంలో కంకర వివాదంపై అయన క్లారిటీ ఇస్తూ.. నిబంధనల ప్రకారం స్టేజ్-3 క్రషర్ ప్లాంట్ వైట్ గ్రానైట్ మెటల్ అవసరం కావడం వల్లే ఇంజినీర్ల సలహా మేరకు జిల్లాలోని చక్రాయపేట మండలంలో ఉన్న క్రషర్ నుండి కంకర తీసుకోవడం జరిగిందని వివరించారు. ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి చేసిన ఆరోపణలను కొట్టిపారేస్తూ.. అతనితో తనకు ఎలాంటి సాన్నిహిత్యం లేదని, తన స్థాయిని మర్చిపోయి అబద్ధాలు మాట్లాడటం మానుకోవాలని చురకలంటించారు. తమ హయాంలో మున్సిపాలిటీకి రెండు సార్లు అవార్డులు వచ్చాయని, ప్రస్తుతం అధికారులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీనియర్ నాయకుడు కోడి రమణ మాట్లాడుతూ.. ఇసుక దందాపై ఆరోపణలు చేస్తున్న మహబూబ్ బాషాకు కాణిపాకంలో ప్రమాణం చేసే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఎన్నికల హామీలైన ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఇచ్చే వరకు ప్రజా పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజుల్లా, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమం

తొండూరు : స్థానిక తొండూరు గ్రామంలో ప్రాథమిక కేంద్రంలో డాక్టర్ గవాస్కర్ రెడ్డి అధ్వర్యంలో శనివారం 'స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను సిబ్బంది శుభ్రం చేశారు. అలాగే అన్ని గ్రామ ఆరోగ్య కేంద్రాలు,వాటి పరిసరాలను సంబంధిత సిబ్బంది శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గవాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సిబ్బంది పాల్గొనాలని,ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛత కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. సిబ్బంది పని చేసే పరిసర ప్రాంతాల్లో శుభ్రత పాటించాలని,ప్రజలకు కూడా ఆరోగ్య కేంద్రాన్ని శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కలిగించాలని,సంస్థ శుభ్రత విషయంలో అందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిణి విజయ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉక్కు కర్మాగార నిర్మాణ పనులకు త్వరలో ముహూర్తం..

-జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

-జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన

జమ్మలమడుగు :రాయలసీమ ప్రజల కల నెరవేర్చే దిశగా అతి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల ప్రారంభానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.నియోజకవర్గ పరిధిలోని సున్నపురాళ్ళ పల్లె వద్ద జేఎస్ డబ్ల్యూ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఉక్కుకర్మాగారం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్న ప్రాంతాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,ఆ కంపెనీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని సున్నపురాళ్లపల్లెలో ఈ ప్రాంతవాసుల కలను సాకారం చేసే దిశగా అతి త్వరలోనే ఉక్కు కర్మాగార నిర్మాణం తొలిదశ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసే దిశగా ఏర్పాట్లను చేపడుతున్నట్లు తెలిపారు.సంబంధిత సన్నాహక ఏర్పాట్లలో భాగంగా ముఖ్యమంత్రి రాక కోసం ప్లాంట్ సైట్ ప్రాంతంలోని హెలిపాడ్ల స్థితిగతులను,ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు,భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలకు సంబంధించి జిల్లాఎస్పీ,జేఎన్ డబ్ల్యూ యాజమాన్య ప్రతినిధులు,సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు.ఈకర్మాగారం నిర్మాణం కార్యరూపం దాల్చితే జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వడం,వేలాది మంది యువతకు మెండైన ఉపాధి,ఉద్యోగ అవకాశాలు అందనున్నాయన్నారు.కార్యక్రమంలో జేఎస్డబ్ల్యూ స్టీల్స్ ప్లాంట్ హెడ్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ పూరి,విజినెస్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ యోగేష్ బేడీ,టెక్నీకల్ హెడ్ పురుషోత్తం ప్రసాద్,లైజనింగ్ కార్పోరేట్ హెడ్ కనకరావు,హెచ్ఆర్ హెడ్ ఏ. సుదర్శన్,ప్రాజెక్టు హెడ్ షేక్ నూరుల్,ఆర్డీవో శిరీష,ఎపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి,ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా,రెవెన్యూ అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం -- ఆర్డీవో శ్రీనివాస్

రాయచోటి, : యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా.. ప్రముఖ పుణ్యక్షేత్రమైన రాయచోటి శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం ప్రాంగణంలో దేవాదాయ శాఖ, పర్యాటక శాఖల ఆధ్వర్యంలో శనివారం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా శిక్షకులు ఆధ్వర్యంలో దాదాపు గంట పాటు పాల్గొన్న వారందరూ యోగాసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగను భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగ శిక్షకుల ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా ప్రదర్శనల్లో అధికారులు, విద్యార్థులు, భక్తులు, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ్, పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, క్రీడాశాఖ అధికారి చంద్రగురువులు, రాయచోటి తహసీల్దార్ యామిని, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, దేవస్థానం చైర్మన్ తిరుమల మనోజ్ కుమార్, దేవస్థానం ఈవో రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం!!..

-విద్యార్థుల అభ్యాసన నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర - నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

రాయచోటి, : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం కావాలి. విద్యార్థుల అభ్యాసన నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. రాయచోటి మండల పరిధిలోని ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర - నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా... పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలోని వంటశాల, భోజనశాల, ఇతర సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యాస స్థాయిని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పఠనం చేయించి, గణిత అంశాలపై ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. కొద్దిమంది విద్యార్థులు మాత్రమే సమాధానాలు ఇవ్వగలగడంతో విద్యార్థుల అభ్యాస ఫలితాల్లో మరింత మెరుగుదల అవసరమని ఉపాధ్యాయులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమైన కలెక్టర్... ప్రతి విద్యార్థి నేర్చుకునే సామర్థ్యంపై దృష్టి సారించి ఫలితాలు కనబడేలా కార్యాచరణ చేపట్టి. విద్యార్థుల్లో స్పష్టమైన మార్పు తీసుకురావాలని సూచించారు. మరల పాఠశాలను సందర్శిస్తామని.. విద్యా ప్రమాణాల్లో మెరుగుదల కనిపించకపోతే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యకరమైన పాఠశాల వాతావరణం కూడా సమానంగా అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి దామోదర్ రెడ్డి, ఎంపీడీవో సునీల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పారదర్శకంగా ఎరువుల పంపిణీ చేయాలి

-రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

సంబేపల్లి, : రైతు సేవ కేంద్రాల ద్వారా పారదర్శకంగా రైతులకు ఎరువుల పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సంబేపల్లి మండలం దేవపట్ల గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సందర్శించి రైతులకు అందిస్తున్న సేవలు, ఎరువుల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. గ్రామంలో మొత్తం సాగుభూమి విస్తీర్ణం, సాగులో ఉన్న పంటలు, అవసరమైన యూరియా పరిమాణం, కేంద్రంలో ఉన్న స్టాకు, పంపిణీ విధానం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఒక రైతుకు ప్రత్యక్షంగా యూరియా పొందే ప్రక్రియను సిస్టమ్‌లో పరిశీలించారు. రైతు వివరాల నమోదు నుంచి ఎరువుల జారీ వరకు జరిగే మొత్తం విధానాన్ని పరిశీలిస్తూ పారదర్శకత, అర్హత పంపిణీపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతులకు అందుబాటులో, పారదర్శకంగా సేవలు అందించడమే రైతు సేవా కేంద్రాల లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా అవసరమైన సమాచారం ముందుగానే అందించడంతో పాటు పంటల వారీగా అవసరాలను అంచనా వేసి సరఫరా చేయాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో పళ్ళు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ కుమార్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనిషి పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి అంశంలో ముడివడిన శాఖ రెవెన్యూ శాఖ

మదనపల్లె, : మనిషి పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి అంశంలో ముడిపడిన శాఖ రెవెన్యూ శాఖ అని, పరిపాలనకు వెన్నెముక లాంటి వారు రెవెన్యూ ఉద్యోగులని జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు. మదనపల్లె కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రెవెన్యూ శాఖ ప్రజల జీవితాలతో ప్రత్యక్ష సంబంధం కలిగిన శాఖ అని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించేలా రెవెన్యూ సిబ్బంది పనిచేయాలన్నారు. టెక్నాలజీ వినియోగంతో సేవలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఫైల్ వెనుక ఒక కుటుంబం, ఒక జీవితం ఉంటుందని భావించి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా స్పందించి వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు.రెవెన్యూ శాఖ అన్ని శాఖలకు తల్లిలాంటిదని, పరిపాలనలో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ గొప్పతనాన్ని నిలబెట్టేలా క్రమశిక్షణతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ చరిత్రాత్మకమైనదిగా, ప్రజలకు అత్యంత చేరువైన శాఖగా పేర్కొన్నారు. రాజుల కాలం నుంచి నేటి వరకు భూ పరిపాలన, ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రకృతి విపత్తులు, ఎన్నికలు, తాగునీటి సమస్యలు, గృహ నిర్మాణ కార్యక్రమాలు వంటి ప్రతి కీలక సందర్భంలో రెవెన్యూ శాఖ ముందుండి సేవలందిస్తోందని తెలిపారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నుంచి తహసీల్దార్ స్థాయి వరకు అధికారులు ప్రజల సమస్యల పరిష్కారంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ఆదాయ, కుల, నివాస, జనన, మరణ ధృవపత్రాలు సహా ప్రజల జీవితంలోని ప్రతి దశలో రెవెన్యూ శాఖ భాగస్వామిగా ఉంటోందన్నారు. కాలానుగుణంగా శాఖలో అనేక మార్పులు వచ్చినప్పటికీ, ప్రజా సేవ పట్ల అంకితభావం ఏమాత్రం తగ్గలేదన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలందించాలని ఉద్యోగులకు సూచించారు. ఈ సందర్భంగా రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని పిలుపునిచ్చారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - బీటెక్ రవి

పులివెందుల : రైతు దేశానికి వెన్నెముక. అన్నదాత సుఖంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని టీడీపీ నేత బీటెక్ రవి అన్నారు. పులివెందుల మున్సిపాలిటీలోని న్యాక్ బిల్డింగ్ వద్ద ఉన్న వైఎస్సార్ విస్టా అడిటోరియంలో "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ (రైతన్న మీకోసం) 2026-27 ఆర్థిక సంవత్సరపు తొలి విడత పంపిణీ కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీటెక్ రవి మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతు కుటుంబాలకు నేరుగా సాగు ఖర్చుల భారం తగ్గుతుందన్నారు. ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా ఈ నిధులు నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ అవుతున్నాయని తెలిపారు. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువులు మరియు సాగునీటి సౌకర్యాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. రైతన్నలు కూడా కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ప్రకృతి విపత్తుల సమయంలోనూ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ రక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

రాయచోటి రూపురేఖలు మారుస్తాం: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, : రైతు సంక్షేమం, సాగునీరు, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటిలో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని 1.64 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.110.77 కోట్ల తొలి విడత పెట్టుబడి సహాయాన్ని వర్చువల్ గా విడుదల చేసి, రైతులకు మొగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాయచోటి పరిధిలోని 34 వేల మంది రైతులకు రూ.18 కోట్లు జమ అయ్యాయని, సబ్సిడీలతో వ్యవసాయాన్ని లాభాపేతం చేస్తున్నామని చెప్పారు. 'జలధారా' పథకం ద్వారా భూగర్భ జలాలను పెంచుతున్నామని, జల్ జీవన్ మిషన్ కింద రూ.450 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని వివరించారు. కొత్త బస్టాండ్, ఇండోర్ స్టేడియం, రోడ్ల అభివృద్ధితో నియోజకవర్గాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. నీటి పొదుపు పాటించాలి: కలెక్టర్ నిశాంత్ కుమార్... జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉండే అవకాశం ఉన్నందున, రైతులు బోరుబావులపై ఆధారపడి వరి సాగు చేయడం తగ్గించాలన్నారు. మైక్రో ఇరిగేషన్ (బిందు, తుంపర సేద్యం) విధానాలు, ఉద్యాన పంటల వైపు మళ్లాలని సూచించారు. రాయచోటి తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.124 కోట్లతో పనులు వేగవంతం చేస్తున్నామని, మాండవ్య నది అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముకుందాశ్రమం గ్రామంలో పోలీసుల అవగాహన కార్యక్రమం

ఒంటిమిట్ట, : ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ముకుందాశ్రమం గ్రామంలో ఆదివారం గ్రామసభలో భాగంగా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, బ్యాంక్ ఫ్రాడ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వివరించారు. అలాగే చీటింగ్, ఫ్యాక్షన్, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. మహిళల భద్రత కోసం 'శక్తి' యాప్ వినియోగం, మహిళా రక్షణకు సంబంధించిన అంశాలను వివరించారు. గ్రామాల్లో శాంతిభద్రతలు, చట్టంపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభకు భారీగా తరలివెళ్లిన టిడిపి కార్యకర్తలు.

లక్కిరెడ్డిపల్లి : కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలనలో సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి పాలన నడిచిందని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ పేర్కొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం లక్కిరెడ్డిపల్లి యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ విజయోత్సవ కార్యక్రమం విజయవంతమైంది. లక్కిరెడ్డిపల్లి మండలం నుంచి వెయ్యి బైకులు తో టిడిపి నాయకులు రాయచోటి లో జరుగుతున్న విజయోత్సవ సభకు కార్యకర్తలు టిడిపి నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మదనమోహన్ మాట్లాడుతూ రాష్ట్రం రెండేళ్ల పరిపాలన ఎంతో అభివృద్ధి బాటలో నడిచిందని రాయచోటి నియోజకవర్గం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ తీసుకొని అనేక సమస్యలు పరిష్కరించారాని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి శంకరపు జయరాం, నియోజకవర్గ మైనార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ ఆరిఫ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ఎండి షఫీనాయక్, గంగమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, సుధీర్ కుమార్, సిద్ధక వెంకట్రామిరెడ్డి,సీనియర్ టిడిపి నాయకుడు పాపయ్య,మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, టిడిపి కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు .

పలు వివాహ వేడుకల్లో టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి

కడప : కడప నగరంలోని టీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నాగరాజపేటకు చెందిన పిడుగు రెడ్డెయ్య కుమారుడు సాయిప్రతాప్,వధువు వసంతల వివాహ మహోత్సవంలో,అలాగే వేంపల్లిలోని ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో చక్రాయపేట మండలం మేకలవాండ్లపల్లికి చెందిన లోమాద రామకృష్ణారెడ్డి కుమారుడు అయ్యప్ప,వధువు వనజల వివాహ వేడుకల్లో టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

విద్యుత్ వినియోగదారులు బిల్లులను డిజిటల్ పద్ధతిలోనే చెల్లించాలి

-జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఏ.లక్ష్మమయ్య

లక్కిరెడ్డిపల్లి : ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు విద్యుత్ బిల్లులను నగదు రూపంలో కాకుండా డిజిటల్ పద్ధతిలోనే చెల్లించాలి అని లక్కిరెడ్డిపల్లి మండలం ఏపీఎస్పీడీసీఎల్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఏ ఏ.లక్ష్మమయ్య తెలిపారు. బిల్లులను డిజిటల్ పద్ధతిలో చెల్లించే అవగాహన పోస్టరను శనివారం విద్యుత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంకు వచ్చిన విద్యుత్ వినియోగదారులకు మొబైల్ ద్వారా డిజిటల్ అవగాహన కల్పించారు. బిల్లులను విద్యుత్ అధికారిక యాప్ ద్వారా కానీ, వెబ్ సైట్ ద్వారా కానీ బిల్లుపై ఉన్న క్యూఆర్ కోడు ద్వారా గాని, యూపీఐ యాప్ ల ద్వారా గాని ఇంటి వద్ద నుంచి అయినా చెల్లించవచ్చును అని ఆయన తెలియజేశారు.విద్యుత్ బిల్లు వచ్చిన రోజు నుండి 14 రోజుల లోపల బిల్లు చెల్లించినచో ఎటువంటి అదనపు రుసుము ఉండదు అని గడువు తీరిన తరువాత బిల్లు చెల్లిస్తే అపరాధ రుసుము చెల్లించాల్సి వస్తుందని ఇది ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు గమనించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు ఎస్.ఖాదర్ వలీ, పి చరణ్, జూనియర్ అసిస్టెంట్ జాహ్నవి, శివయ్య, సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లైన్ మెన్ .వేణు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కార్యకర్తకు వెకాపా నేత అండ

తొండూరు : స్థానిక తొండూరు గ్రామాల్లో కొప్పల క్రిష్ణ మునయ్య రెండు రోజుల క్రితం ఇంట్లో ప్రమాదవశాత్తు జారిపడి కాలుకు గాయమైంది. విషయం తెలుసుకున్న వైకాపా మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రారెడ్డి అదివారం ఉదయం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. దేవుని దయవల్ల త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కదిరి జైన్ పాఠశాలలో ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం

కదిరి : కదిరి మున్సిపల్ పరిధిలోని జైన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు యోగ సాంప్రదాయ దుస్తుల ను ధరించి బాల బాలికలు తమ యోగ అద్భుత విన్యాసాలతో అబ్బురపరిచారు, చిన్నారుల క్రమచక్రటి తో పాటు ఏకకాలం విన్యాసాలను చూపరులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ సందర్భంగా జైన్ పాఠశాలల కరస్పాండెంట్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, సాంప్రదాయ, క్రీడా రంగాలలో ప్రాథమిక స్థాయి నుండి వారికి దర్పీదును ఇస్తున్నామని తెలిపారు విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా వారిని తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు, అనంతరం ఉత్తమ ప్రదర్శన కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసించారు, ఈ కార్యక్రమంలో జైన్ పాఠశాల హై స్కూల్ కోఆర్డినేటర్ బాలాజీ, ప్రైమరీ కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి,, కోఆర్డినేటర్ సరస్వతి, సీనియర్ మేనేజర్ చరిత,, సీనియర్ మేనేజర్ సీనియర్ మేనేజర్ చరిత, ప్రవల్లిక, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ ,కిషోర్ కుమార్,, స్పోర్ట్స్ ఇంచార్జ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఆధ్యాత్మిక సేవలో ఫ్యాక్షన్ గ్రామం

మొయిళ్లచెరువు గ్రామస్తులను అభినందించిన సాయినాథ్ శర్మ

గ్రామంలో శాంతి కుసుమాలు వికసింప చేయాలని పిలుపు

మొయిళ్లచెరువు, : ఒకప్పుడు ఫ్యాక్షన్ కార్యకలాపాలకు కేంద్రంగా పేరొందిన కమలాపురం నియోజకవర్గంలోని వీరపునాయునిపల్లె మండలం మొయిళ్లచెరువు గ్రామం నేడు ఆధ్యాత్మిక శోభను సంతరించుకోవడం అభినందనీయమని వైసీపీ రాష్ట్ర ఎస్ఈసీ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. గ్రామ ప్రజలు ఫ్యాక్షన్ వాతావరణానికి దూరంగా ఉంటూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. గ్రామదేవతలైన గంగమ్మ, అంకాలమ్మ, ఎల్లమ్మ దేవతల ఆలయాలను గ్రామస్తులు, నాయకుల సహకారంతో నిర్మించి ప్రతిష్ఠించి మండల రోజుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయినాథ్ శర్మ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు కలిసికట్టుగా ఆలయాల నిర్మాణం చేపట్టి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందితే గ్రామాభివృద్ధితో పాటు పరస్పర విభేదాలు తొలగిపోయి శాంతియుత వాతావరణం నెలకొంటుందని తెలిపారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాయినాథ్ శర్మ గ్రామానికి చేరుకోగానే ఆలయ కమిటీ సభ్యులు, అభిమానులు బాణాసంచా పేల్చి, శాలువాలు కప్పి, పూలదండలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మూడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులను

ఆప్యాయంగా పలకరించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి హాజరైన సాయినాథ్ శర్మకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం: కలెక్టర్ నిశాంత్ కుమార్

హార్స్లీ హిల్స్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర--2026' జిల్లాస్థాయి కార్యక్రమం ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్స్లీ హిల్స్‌లో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది అభ్యాసకులు పాల్గొన్నారు. మొదట నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం, యోగా శిక్షకులు డాక్టర్ పాల్ బ్రహ్మకుమార్ పర్యవేక్షణలో అందరూ కలిసి గంట పాటు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని, దీని ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 14న బోయకొండలో, అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేసీ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పర్యాటక శాఖ అధికారులు మరియు వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం: కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లి : భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఒక నెల – ఒక మండలం – నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు రాయచోటి ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించనున్నారు. ఈ ప్రత్యేక శిబిరంలో భూములకు సంబంధించిన ఎక్కింట్ కరెక్షన్లు, సబ్ డివిజన్ లోపాలు, పేర్లలో పొరపాట్లు, వారసత్వ మ్యుటేషన్లు, 22-ఏ వివాదాలు మరియు డాటెడ్ ల్యాండ్స్ (చుక్కల భూములు) వంటి వివిధ రకాల సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారు. అనంతరం సంబంధిత శాఖల అధికారుల ద్వారా వాటిని పరిశీలించి, పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలు ఉన్న అర్హులైన ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు.

హార్స్లీహిల్స్‌ను ప్లాస్టిక్ రహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదాం: కలెక్టర్ నిశాంత్ కుమార్

హార్స్లీ హిల్స్ : యోగాంధ్ర మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026 సందర్భంగా అన్నమయ్య జిల్లా ప్రముఖ పర్యాటక ప్రాంతమైన హార్స్లీ హిల్స్‌ను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం, ప్రదర్శన నిర్వహించారు. **Letμs Together Make Horsley Hills a Plastic Free Zone** అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించి, పర్యావరణ అవగాహన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆర్ఓ (=ా) తాగునీటి ప్లాంట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా గాజు సీసాల పంపిణీ కేంద్రాలను, క్యారీ బ్యాగులకు బదులుగా గుడ్డ సంచుల వినియోగ ప్రాధాన్యతను ఆయన పరిశీలించారు. హార్స్లీ హిల్స్ వంటి ప్రకృతి రమణీయ ప్రాంతాలను కాలుష్య రహితంగా ఉంచడం అందరి బాధ్యత అని, దీనిని పూర్తిస్థాయి ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడతామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జేసీ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పర్యావరణ ఇంజనీర్ సుధా కురుబ మరియు వివిధ ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర మైనింగ్ రంగాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: మంత్రి కొల్లు రవీంద్ర

మదనపల్లి : రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నమయ్య జిల్లాలో పర్యటించారు. ఇందులో భాగంగా మదనపల్లి మండలం వలసపల్లిలోని గ్రానైట్ క్వారీని అయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర మైనింగ్ రంగాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని, అన్ని లీజులను వినియోగంలోకి తెచ్చి రాష్ట్ర ఆర్థిక పురోగతికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మైనింగ్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, జిల్లాలోని అపారమైన సహజ వనరులను స్వార్థం కోసం దోచుకున్నారని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిలిచిపోయిన మైన్స్‌ను పునఃప్రారంభించడం ద్వారా 40 శాతం అదనపు ఆదాయం సాధించామని తెలిపారు. మదనపల్లి ప్రాంతంలో ఉన్న క్వార్ట్జ్, లైమ్ స్టోన్, గ్రానైట్, ఐరన్ ఓర్ లాంటి విలువైన ఖనిజాలకు వాల్యూ ఎడిషన్ కల్పించి, అంతర్జాతీయ మార్కెట్ విస్తరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గతంలో ఎన్టీఆర్ గారు వడ్డెర సామాజికవర్గానికి క్వారీ లీజుల్లో కల్పించిన 33 శాతం రిజర్వేషన్‌ను వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ రెడ్డి రద్దు చేయగా.. కూటమి పాలనలో మళ్లీ ఆ రిజర్వేషన్లను పునరుద్ధరించి వారికి ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు. మైనింగ్ అక్రమాలను నిరోధించేందుకు ప్రత్యేక విజిలెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఆదాయార్జన, పర్యావరణ పరిరక్షణకు తమ ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

చెరువుల పునరుద్ధరణ, సోర్స్ కనెక్టివిటీ పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లి : అన్నమయ్య జిల్లాలో సోర్స్ కనెక్టివిటీ, చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు సోర్స్ కనెక్టివిటీ కల్పించడం, నీటి వనరుల పునరుద్ధరణ మరియు చెరువుల అనుసంధానంపై అయన సమీక్ష నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన 'వాసర్ ల్యాబ్స్' నిపుణులు సమర్పించిన నివేదికలు, మ్యాపుల ఆధారంగా జిల్లాలో భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా సోమల, కలికిరి, పెద్దమండ్యం తదితర మండలాల్లో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు సమీప జలవనరుల ద్వారా అనుసంధానం కల్పించగల ప్రాంతాలను అధికారులు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. అందుబాటులో ఉన్న నిధుల ద్వారా అత్యవసర పనులను త్వరితగతిన ప్రారంభించాలని, జిల్లాలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి వ్యవసాయానికి స్థిరమైన నీటి వనరులు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఈఈ సురేష్ బాబు, రిటైర్డ్ ఎస్ఈ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

జలధారతో జలకళ: 200 రైతు కుటుంబాల జీవితాల్లో వెలుగులు

మదనపల్లి : ఒకప్పుడు ఎండిన బోర్లు, అప్పుల భారంతో అల్లాడిన రైతుల జీవితాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న "జలధారా" కార్యక్రమం కొత్త ఆశలను నింపింది. అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లి పంచాయతీలోని అసితమ్మ చెరువు కటువకాలవలో రూ. 3 లక్షల వ్యయంతో చేపట్టిన పూడికతీత, ప్రవాహ నియంత్రణ పనులు విజయవంతమ్యాయి. పుంగనూరు వైపు నుంచి వచ్చే వాగు నీటిని చెరువుకు చేర్చే ఈ రెండు కిలోమీటర్ల కాలవ పునరుద్ధరణతో సుమారు 160 ఎకరాల సాగుభూమికి జలకళ వచ్చింది. ఈ జలధార పనుల వల్ల రెడ్డివారిపల్లి పరిసర ప్రాంతాల్లోని దాదాపు 200 బోర్లలో భూగర్భ జలాల మట్టం పెరిగి నీటి లభ్యత మెరుగుపడింది. గతంలో నీటి ఎద్దడితో ఇబ్బంది పడిన రైతులు.. ఇప్పుడు వరి, టమాట, కాలీఫ్లవర్ వంటి పంటలను సంవత్సరానికి రెండు నుంచి మూడు సార్లు సాగు చేస్తూ ఆర్థిక స్థిరత్వం సాధిస్తున్నారు. అలాగే 100కు పైగా పశువులకు మేత, తాగునీటి సౌకర్యం లభించింది. ఎండాకాలంలో ప్రతిరోజూ 30 మంది కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు, బోరు వేసే స్థోమత లేని రెడ్డప్ప లాంటి ఎంతో మంది చిన్న, సన్నకారు రైతు కుటుంబాలకు ఈ కార్యక్రమం కొండంత భరోసానిచ్చింది.

ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన బ్రాహ్మణపల్లె విద్యార్థి

పులివెందుల : దేశ భవిష్యత్తు పార్లమెంటులో కాదు, పాఠశాలల్లోనే నిర్మితమవుతుందని బ్రాహ్మణపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ అన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె జెడ్పీ హైస్కూల్లో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో 575 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన రామట్లపల్లెకు చెందిన లోమడ యజ్ఞేశ్ యాదవ్ ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో యజ్ఞేశ్‌ను,అతని మాతృమూర్తిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మార్తమ్మ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో నైపుణ్యం గల విద్యార్థులు ఉన్నారని,సుశిక్షితులైన ఉపాధ్యాయులు వారి ప్రతిభకు సానపడితే అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలు,మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజనీర్లు వెలుగులోకి వస్తారని పేర్కొన్నారు. నేటి ప్రతిభావంతులైన విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి దశాదిశా నిర్దేశకులుగా మారతారని ఆమె కొనియాడారు. ఐయాలజీ ఉపాధ్యాయుడు అన్నారెడ్డి సుధాకర్ రెడ్డి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇమ్మానుయేల్ తదితరులు విద్యార్థికి నగదు ప్రోత్సాహక బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్ రెడ్డి,నాగయ్య,రామాంజనేయరెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి,నాగ రవీంద్రారెడ్డి,రఘునాథ రెడ్డి,ఖేల్ కర్,వనిత తదితరులు పాల్గొన్నారు.

బీచ్ షాక్స్ పై ఉన్న శ్రద్ధ రైతులపై లేదా?

-సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందా?
-గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఫైర్

తాడేపల్లి : బీచ్ షాక్స్ పేరుతో సముద్ర తీరాల్లో మద్యం విక్రయాలు చేయాలన్న ఆలోచనలో ఉన్న శ్రద్ధ రైతులను ఆదుకోవడంలో పదో వంతు కూడా కూటమి ప్రభుత్వానికి లేదని వైయస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. సబ్సిడీ విత్తనాలు, ఎరువులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా రెండేళ్ల పాలనలో రైతులకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచాడని, మొక్కజొన్న, శెనగ, పొగాకు, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదన్నారు. కేంద్రంతో మాట్లాడి పంటలకు మద్దతు ధర దక్కేలా ప్రయత్నం చేయాలన్న కనీస జ్ఞానం కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. రెండేళ్లలో ఆత్మహత్య చేసుకున్న ఏ ఒక్క రైతు కుటుంబానికి పైసా పరిహారం కూడా అందించి ఆదుకోలేదని మండిపడ్డారు. ఉచిత విద్యుత్, 90 శాతం సబ్సిడీకి డ్రిప్పు పరికరాలు అందించి రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా వైయస్సార్ గారు తీర్చిదిద్దితే అది తన చొరవేనని చంద్రబాబు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శ్రీకాంత్‌రెడ్డి ఆక్షేపించారు. ప్రెస్‌మీట్‌లో గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఇంకా ఏం మాట్లాడారంటే... కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కువగా నష్టపోయింది రైతులే. వైయస్సార్సీపీ హయాంలో వ్యవసాయం పండగలా సాగితే చంద్రబాబు వచ్చాక దండగ అనే విధంగా మార్చేశాడు. రైతులకు కనీసం సబ్సిడీ ఎరువులు, సబ్సిడీ విత్తనాలు కూడా అందించలేని దౌర్భాగ్యపు ప్రభుత్వాన్ని చంద్రబాబు నడిపిస్తున్నాడు. రైతులు పండించిన ఏ పంటకూ కనీసమ మద్దతు ధరలు దక్కక అప్పులపాలవుతున్న పరిస్థితులు. దీంతో గడిచిన రెండేళ్లలో ఆత్మహత్యలు చేసుకున్న ఏ ఒక్క బాధిత కుటుంబానికి కూడా పరిహారం అందించిన పాపాన పోలేదు. రైతు సమస్యలపై వైయస్ జగన్ గారు ప్రస్తావిస్తే, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తే ఆయన కుటుంబాన్ని రాజకీయాల్లోకి లాగి పదే పదే వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. మొక్కజొన్న, పొగాకు, శనగ, వేరుశెనగ రైతులు నిండా మునిగిపోయారు. మామిడి రైతుల బాధలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కేంద్రంతో మాట్లాడి న్యాయం చేసే కనీస ప్రయత్నం కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి కరువైంది. వైయస్సార్సీపీ హయాంలో కరోనా లాంటి సంక్షోభంతో రెండేళ్లు ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయినా ఏ ఒక్క సంక్షేమ పథకాన్నీ కూడా ఆపలేదు. ఆర్బీకే సెంటర్ల ద్వారా విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అండగా నిలవడం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్లలో అదును రాకముందే సబ్సిడీకి విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేవాళ్లం. సీఎం యాప్ ద్వారా రైతులకు మద్దతు ధరలు దక్కేలా మార్కెట్ ని నిరంతరం మానిటరింగ్ చేసే గొప్ప వ్యవస్థ ఉండేది. పంటలకు ఈ క్రాపింగ్ జరిగేది. మట్టి పరీక్షలు నిర్వహించేవాళ్లం. సీజన్ ముగియకుండానే పంట నష్టపరిహారం అందించి రైతులకు అండగా నిలిచిన గొప్ప నాయకుడు వైయస్ జగన్ గారు. పెట్టుబడి సాయం కింద ఐదేళ్లలో ఒక్కో రైతుకి రూ.67,500 అందించాం. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ అని పేరు మార్చి కేంద్రంతో సంబంధం లేకుండా ఒక్కో రైతుకి ఏడాదికి రూ. 20 వేలు పంట పెట్టుబడికి అందిస్తానని హామీ ఇచ్చాడు. మొదటి ఏడాది ఒక్కరూపాయి సాయం అందించలేదు. రెండో ఏడాది కూడా దాదాపు 8 లక్షల మంది రైతులకు పైగా పథకానికి అనర్హులుగా చేశారు. వైయస్సార్సీపీ హయాంలో కౌలు రైతులకు కూడా రైతు భరోసా అమలు చేస్తే నేడు కూటమి ప్రభుత్వం కౌలు రైతులను అస్సలు రైతులుగానే పరిగణించడం లేదు. గతంలో రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఎలాగైతే మాసం చేశాడో ఇప్పుడూ అదే పనిచేస్తున్నాడు. రైతులంటే చంద్రబాబుకి ఎప్పుడూ చిన్నచూపు. వారేం చేయలేరులే, ప్రశ్నించలేరులే అనే ధైర్యం. నాడు ఉచిత విద్యుత్ ఇస్తే కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలన్న చంద్రబాబు రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా చేస్తానని గొప్పలు చెబుతున్నాడు. వైయస్సార్ గారు ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల, 90 శాతం సబ్సిడీకి డ్రిప్పులు ఇవ్వడం వల్ల, రాయలసీమలో ఉపాధి హామీ పథకం ప్రారంభించడం వల్ల, మొక్కలు ఉచితంగా పంపిణీ చేయడం వల్ల రాయలసీమ హార్టీ కల్చర్ హబ్‌గా మారింది. దానికి నేనే కారణమని చంద్రబాబు ప్రచారం చేసుకుంటున్నాడు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాయలసీమలో అరటి, చీనీ, టమాట, దోస, చెరకు, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మామిడి రైతులు జ్యూస్ ఫ్యాక్టరీల ముందు కి.మీ క్యూ కట్టినా చంద్రబాబుకి కనిపించడం లేదా? ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లలో తిరుగుతూ విలాసాల కోసం కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వ పెద్దలు, రైతులను మాత్రం ఆదుకోవడం లేదని శ్రీకాంత్‌రెడ్డి ఆక్షేపించారు.

వనిపెంటలో బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రారంభం

మైదుకూరు : మైదుకూరు మండలం వనిపెంటలో బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ,జల్లా కలెక్టర్ శ్రీధర్,మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై కళాశాలను ప్రారంభించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ చేస్తున్న కృషిని అభినందించారు. కళాశాలకు అవసరమైన అన్ని వసతులను కల్పించి,విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి వాటి ప్రాధాన్యతను వివరించారు.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ,వనిపెంట బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసి ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే తరగతులు ప్రారంభించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,ఇన్‌చార్జి మంత్రి సవితమ్మ,జిల్లా కలెక్టర్ శ్రీధర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంత బాలికలకు ఉన్నత విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని,ఈ జూనియర్ కళాశాల ద్వారా విద్యార్థినులు ఉన్నత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

చైతన్య సర్వీస్ సొసైటీ విద్యార్థులు,వృద్ధులకు అన్నవితరణ

- దాత ఆదినారాయణ దంపతులకు ఘనసన్మానం

మదనపల్లె : హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ఆదినారాయణ అధ్వర్యంలో గురువారం చైతన్య స్వచ్ఛంద సంస్థలో విద్యార్థులు మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ ఆదినారాయణ సమాజంలో నిరుపేదలు,వృద్ధులు,అనాథ విద్యార్థులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.మానవతా దృక్పథంతో సేవాకార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.విద్యార్థులకు పోషకాహారం అందించడం,వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు తోడ్పాటు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఇందులో భాగంగా పలువురు సామాజిక కార్యకర్తలు,స్వచ్ఛంద సేవకులు పాల్గొని సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఏ.కవితా రాణి మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కమిషన్ ద్వారా విచ్చేసిన సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని కోరారు.అనంతరం ఆదినారాయణను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విజిలెన్స్ డైరెక్టర్ డాక్టర్ వన్నప్ప,మెడికల్ డైరెక్టర్ అంజాద్ బాషా,మంజునాథ్,సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన రామిరెడ్డి ధ్వజారెడ్డి

రైల్వే కోడూరు : రైల్వే కోడూరు మండలం ఉప్పరపల్లి హరిజనవాడ గ్రామం నందు నిర్వహించిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా, గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసీపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. గ్రామానికి విచ్చేసిన రామిరెడ్డి ధ్వజారెడ్డిని గ్రామస్తులు గ్రామ పెద్దలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంగల్ రెడ్డి, దార్ల చంద్రశేఖర్, గోపి, సుబ్రహ్మణ్యం రాజు,మల్లు కృష్ణ రెడ్డి, రమణ రెడ్డి, బత్తల సుబ్రమణ్యం, ప్రసాద్,కుంచం హరి, నాగరాజు , మహేష్, నితీష్, హరి, లక్ష్మీపతి , ఉప్పరపల్లి గిరి, వైసీపీ పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నిబంధన నుండి మినహాయింపునివ్వాలి

- ఆపస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

మదనపల్లె : 2010 టెట్ నోటిఫికేషన్ జారీకి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అనే నిబంధన నుండి మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా అధ్యక్షుడు ఎం.నరసింహులు డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.పార్లమెంటులో చట్ట సవరణ చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సారకాయల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరశురాం,రాష్ట్ర కార్యదర్శి మధుమతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు నాయక్,జిల్లా సహాధ్యక్షులు నాగేంద్రబాబు,పచ్చర్ల సుధాకర్,జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి,వెంకటరమణ,హేమలత,రాజా,రేపన అంజనేయులు నాగేంద్ర ప్రసాద్,నారాయణ నాయక్,నాగరాజా తదితర ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.అదేవిధంగా ఈ వినతి ప్రధానమంత్రి,ముఖ్యమంత్రి,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తదితరులకు పంపించడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం ఉపాధ్యాయులకు పనిచేస్తున్న వారికి ఈ నిబంధన ఇబ్బంది కలిగిస్తుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా వ్యాప్తంగా వున్నా కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ దోపిడీ పై డిఈఓ నిర్లక్ష్యం...

-ఒక్క ప్రవేట్ స్కూల్లో కూడా పేద విద్యార్థులకు దక్కాల్సిన 25% సీట్ల ఊసే లేదు

తొండూరు : కడప జిల్లా వ్యాప్తంగా వున్నా కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ దోపిడీ అడ్డుకోవడంలో డిఈఓ షంసుద్దీన్ విఫలమయ్యారని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు ఆరోపించారు స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ ప్రభుత్వం ఆదేశాలను పాటించకుండా అధిక ఫీజులు,అనుమతులు లేకుండా పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకాలు, స్కూల్స్ లోనే హాస్టల్ నిర్వహణ చేస్తున్న, కూడా డీఈఓ నిర్లక్ష్యం గా వున్నారన్నారు. 2026-27 విద్యా సం. మొదలు అయినా వెంటనే జిల్లా వ్యాప్తంగా వున్నా ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్స్ విద్యను సామాజిక భాద్యతతో కాకుండా, వ్యాపారంగా మార్చారన్నారు జిల్లా వ్యాప్తంగా 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలన్న నిబంధనను ఒక్క స్కూల్లో కూడా పాటించలేదని తెలియజేశారు . ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఒక్కో విద్యార్థి నుండి సరాసరి 1 లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. దానికి మించి పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకూడదు అని ప్రభుత్వ నిభందన ఉన్న కూడా ఏ మాత్రం పాటించకుండా విద్యను వ్యాపారం చేసి కోట్ల రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారన్నారు. ఇక విద్యార్థులను జైల్లాలో వేసినట్లుగా వున్నా స్కూల్స్ లల్లోనే హాస్టల్స్ ప్రభుత్వం అనుమతి లేదు అయినా కూడా నిర్వహిస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్న డిఈఓ గారు మేతక వైఖరి ప్రదర్శిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఈ విషయాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని పేద మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని కోరారు.

ముఠాకక్షలు మానండి..

ఆత్మీయంగా జీవిద్దాం: సీఐ శాంతి లాల్

-భద్రంపల్లెలో పోలీస్ కళా-జాగృతి బృందం 'మేలుకొలుపు' నాటక ప్రదర్శన

తొండూరు : "ముఠాకక్షలు మానండి.. ఆత్మీయంగా జీవిద్దాం.. మన వీధుల బంగారు భవితకు బాటలు వేద్దాం" అని పులివెందుల రూరల్ సీఐ శాంతి లాల్ పిలుపునిచ్చారు. కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి తొండూరు మండల పరిధిలోని భద్రంపల్లె గ్రామంలో పోలీస్ కళా-జాగృతి బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బృందం ఇన్‌ఛార్జ్ జి. నరసరావ్ నేతృత్వంలో 'మేలుకొలుపు'నాటకం,పాటల ప్రదర్శన ద్వారా వర్గకక్షలు,సైబర్ నేరాల వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా సీఐ శాంతి లాల్ మాట్లాడుతూ,వర్గకక్షలకు దూరంగా ఉంటూ పిల్లలకు మంచి విద్య అందించాలని,వ్యవసాయంలో మేలైన సేద్య విధానాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,వర్గకక్షలతో సతమతమవుతున్న వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికే ఈ నాటికను ప్రదర్శిస్తున్నామని తెలిపారు.తొండూరు ఎస్సై గణ మద్దిలేటి మాట్లాడుతూ,పోక్సో చట్టం, పిల్లల భద్రత,బాల్య వివాహాల నిర్మూలన,ఈవ్ టీజింగ్,డయల్-112 సేవలు, రహదారి భద్రత, సోషల్ మీడియా ద సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కళా-జాగృతి బృందం ప్రదర్శించిన "మేలుకొలుపు" నాటకం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టులకు వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇస్తాం -- సీఎం రేవంత్ రెడ్డి

న్యూ ఢిల్లీ : జర్నలిస్టులకు సొసైటీల పేరుతో కాకుండా ఒక్కొక్కరికి వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో శనివారం జర్నలిస్టులతో జరిగిన భేటీలో సీఎం మాట్లాడుతూ, "జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే సంకల్పంతోనే కేబినెట్ సబ్ కమిటీ వేశాం. మీకు ఎలాంటి సమస్య ఉన్నా మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకురండి. సబ్ కమిటీ ఒకే చోట కూర్చొని సిఫార్సులు తీసుకువస్తే, మీరు టీ తాగే లోపే మినిట్స్ రాసి కేబినెట్‌లో ఆమోదిస్తాం" అని చెప్పారు. వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇచ్చే విధానం వల్ల భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు రాకుండా ఉంటాయని సీఎం వివరించారు. "సొసైటీలపై పిటిషన్ వేయడం సాధ్యమే, కానీ ఒక్కొక్కరి పేరు మీద ఇస్తే ఎవరూ పిటిషన్ వేయలేరు. ఒక్కొక్కరి పేరు మీదే వేయాల్సి వస్తుంది. అది ఆచరణ సాధ్యం కాదు. భవిష్యత్తులో ఈ ఇళ్ల స్థలాలపై ఎలాంటి వివాదాలు రాకూడదన్నదే

మా ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ నిర్ణయంతో వారి దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

మూత్రపిండవ్యాధి బాధితునికి మానవత సహాయం

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు : రైల్వే కోడూరు మండలంలోని రంగనాయకులపేట నందు నివసిస్తున్న చిరంజీవి కి మూత్రపిండా వ్యాధి తో బాధపడుతున్న సమాచారం తెలుసుకున్న మానవత సంస్థ చైర్మన్ కె ప్రసాద్ వర్మ 5,000 వేల రూపాయల చెక్కును సోమవారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అనారోగ్యంతోను, ఆర్థిక ఇబ్బందులతోనూ బాధపడుతున్న బాధితులకు మానవతా సంస్థ చేదోడు వాదోడుగా ఉంటూ కొంతవరకు ఆర్థిక సహాయాన్ని అందజేయడంలో సంతృప్తినిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆర్ చెంగల్ రెడ్డి, వైద్య విభాగపు చైర్మన్ బాలకృష్ణ, ఆత్మీయ సహకార విభాగం చైర్మన్ ఎం చంద్రమోహన్ రాజు, విద్యా విభాగపు చైర్మన్ ఎస్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

బండారు సూర్యనారాయణ కు శుభాకాంక్షలు తెలిపిన దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాగా నరసింహారావు.

ప్రొద్దుటూరు: : స్థానిక నివాసి అయిన బండారు సూర్యనారాయణ తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన కావడం ఎంతో సంతోషంగా ఉందని దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాగా నరసింహారావు ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా రాగా నరసింహారావు మాట్లాడుతూ నందవరం చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులు మీకు ఉండాలని, పట్టణంలో సేవా కార్యక్రమాలను తనదైన శైలిలో నిర్వహిస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్నారని కడప జిల్లా అధ్యక్షుడిగా మీ నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెంది సమాజ సేవలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు.

కోడూరుబితిరుపతి అదనపు బస్సులు వెయ్యండి సారూ...

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు : రైల్వేకోడూరు ను తిరుపతి జిల్లాలో కలిపిన నందర్భంలో బస్సుల రద్దీ విపరీతంగా పెరిగిపోయిందని స్థానిక ప్రయాణికులు తిరుపతికి వెళ్లాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలు పడుతున్నారు. ముఖ్యంగా కోడూరు నుండి తిరుపతికి వెళ్లాలంటే అత్యంత భారీ రద్దీతో బస్సులు ఆపకుండా వెళుతుంటే ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతమని కోడూరు పట్టణ ప్రజలు ఎన్నో ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేసినప్పటి నుండి తిరుపతి ప్రాంతంలో ఉన్న గుడులకు, షాపింగ్ లకు వెళుతుంటే మగ ప్రయాణికుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ప్రస్తుత కూటమి నాయకులు కోడూరు నుండి తిరుపతికి వెళ్తేందుకు అదనపు బస్సులను ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని కొంతమంది ప్రయాణికులు బహిరంగంగా పేర్కొంటున్నారు. తిరుపతి పట్టణము అత్యంత ముఖ్యమైన ప్రదేశము అయినందున హాస్పిటలకు వెళ్లాలన్న, గుడులకు వెళ్లాలన్న ఎన్నో కష్టాలు ఎదురవుతుంటాయని మూర్తిగా ప్రయాణికులు పరిస్థితి అర్థం

చేసుకొని ఆర్టీసీ ఉన్నత అధికారులు రైల్వే కోడూరు నుండి తిరుపతికి అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని కోడూరు ప్రజలు కోరుకుంటున్నారు.

రు .800 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించండి..

హైదరాబాద్ కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్ : హైదరాబాద్ :కంటోన్మెంట్ తిరుమలగిరి మండలం తొకట్ట సర్వే నంబర్ 157/1లో ఉన్న 8 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ తోపాటు పార్టీ నేతలు ఈ రోజు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ భూమి చారిత్రాత్మకంగా 'పోరంబోకు సర్కారీ' ప్రభుత్వ భూమిగా గుర్తించబడిందని, 1955 నుండి ఉన్న రికార్డులు, 1975-76 భూ ఆక్రమణ చట్టం కింద జరిగిన చర్యలు, అలాగే పలు న్యాయపరమైన విచారణలు ప్రభుత్వ హక్కులను నిరంతరం సమర్థించాయన్నారు. 8 ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించబడింది. దశాబ్దాలుగా న్యాయపరమైన, పరిపాలనా ప్రక్రియలకు లోబడి ఉందన్నారు మన్నె క్రిషాంక్. ఈ భూమిపై ప్రైవేట్ వ్యక్తుల హక్కుల వాదనలను కోర్టులు , రెవెన్యూ అధికారులు పలుమార్లు తిరస్కరించారు. 2025లో కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గణేష్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇదే భూమిలో 6000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనలో ఈ భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణించారు. అయితే ప్రస్తుతం ఈ భూమి ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లినట్లు, చుట్టూ ప్రహరీ నిర్మించబడినట్లు సమాచారం రావడంతో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. దాదాపు రూ.800 కోట్ల విలువైన ప్రజా ఆస్తి, ప్రభుత్వ హక్కులు పడేపడే గుర్తించబడినప్పటికీ, ఎలా ప్రైవేట్ ఆధీనంలోకి వెళ్లిందని ప్రశ్నించారు. భూమి హక్కులు, సరిహద్దులు, స్వాధీనం ప్రస్తుత స్థితిపై తక్షణ విచారణ చేపట్టాలన్నారు. రెవెన్యూ, సర్వే, న్యాయపరమైన చారిత్రక రికార్డులను పరిశీలించాలి. రెవెన్యూ, సర్వే న్యాయ శాఖలతో సంయుక్త ధృవీకరణ నిర్వహించాలని కలెక్టర్‌ను మన్నె క్రిశాంక్ కోరారు.

నార్కట్‌పల్లిలో ఆధ్యాత్మిక పరిమళం.. భక్తులకు భగవద్గీత అందజేసిన ప్రజ్ఞాపురం శ్రావణ్- లీలావతి దంపతులు.

నకిరేకల్ : : నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రజ్ఞాపురం శ్రావణ్, ధర్మపత్ని లీలావతి ల సౌజన్యంతో ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఉచితంగా భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, ఆశీర్వచనాల నడుమ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మానవ జీవితానికి దిశానిర్దేశం చేసే భగవద్గీతలోని గొప్పదనాన్ని, నిత్య జీవితంలో దాని ఆవశ్యకతను ఈసందర్భంగా పండితులు భక్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ గీతా పారాయణం చేస్తూ, అందులోని ధర్మ మార్గాన్ని అనుసరించాలనే సత్సంకల్పంతో ఈ పుస్తక పంపిణీ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపురం శ్రావణ్- లీలావతి కుటుంబ సభ్యులతో పాటు, ఆలయ అర్చకులు, స్థానిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు

పాల్గొని పుస్తకాలను స్వీకరించారు. సమాజంలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేందుకు దంపతులు చేసిన ఈ వితరణను స్థానికులు, భక్తులు ఎంతగానో అభినందించారు.

విద్యార్థుల భద్రతే ప్రాధాన్యం – పోలీసుల స్పెషల్ డ్రైవ్.

అన్నమయ్య జిల్లా, మదనపల్లి : పాఠశాల విద్యార్థుల భద్రతే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం రాయచోటి ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో తిరుగుతున్న స్కూల్ ఆటోలపై 'స్పెషల్ డ్రైవ్' నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆటో డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్ ధ్రువీకరణ పత్రాలు, ఇన్సూరెన్స్ వంటి కీలక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆశకు పోయి పరిమితికి మించి విద్యార్థులను ఆటోల్లో ఎక్కించి వారి ప్రాణాలతో చెలగాటమాడొద్దని తీవ్రంగా హెచ్చరించారు. ఆటో నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలతో పాటు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా

-17 మంది లబ్ధిదారులకు రూ. 14.59 లక్షల సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ

-ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

పులివెందుల అరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన నియోజకవర్గ పరిధిలోని 17 మంది లబ్ధిదారులకు రూ. 14,59,279/- (పద్నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల రెండు వందల డెబ్భై తొమ్మిది రూపాయలు) విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి ఇంటి వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం అందించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తమ కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని, నేరుగా తమ చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉర్దూ ఆవోసికే కార్యక్రమం ఘన విజయం

పులివెందుల రాష్ట్ర ప్రభుత్వం, ఉర్దూ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన "ఉర్దూ ఆవోసికే" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా అమరావతిలో బుధవారం ఘనంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయశాఖ,మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి జనాబ్ ఎన్.ఎం.డి. ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారులు జనాబ్ షరీఫ్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ జనాబ్ హాజీ మహమ్మద్ ఫరూక్ మఖ్తీ,వైస్ చైర్మన్ జనాబ్ పఠాన్ ఖాదర్ ఖాన్,బోర్డు డైరెక్టర్ జనాబ్ మహబూబ్ బాషా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ విజయానికి కృషి చేసిన వారిని మెమెంటోలతో సత్కరించారు. రాష్ట్రంలో 50 సంవత్సరాల చరిత్రను పూర్తి చేసుకున్న ఉర్దూ అకాడమీ,ఉర్దూ భాషాభివృద్ధి,విద్యార్థుల ప్రోత్సాహం కోసం భవిష్యత్తులో మరిన్ని బృహత్తర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవంలో సుమారు 2,000 మంది విద్యార్థులు,ఉర్దూ భాషా వేధావులు,అధ్యాపకులు,సిబ్బంది,ప్రముఖులు పాల్గొన్నారు. ఉర్దూ భాష పరిరక్షణ,అభివృద్ధి,యువతలో ఉర్దూ పట్ల ఆసక్తి పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

నూతన డీఈగా బాధ్యతలు చేపట్టిన నాగేంద్ర



పులివెందుల నూతన డిఈగా నాగేంద్ర బుధవారం బాధ్యతలు చేపట్టారు.పులివెందుల పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాలయంలో ఇటీవల విద్యుత్ శాఖ ఆదేశాల ప్రకారం డివిజన్ కార్యాలయంలో పనిచేస్తున్న డి ఈ ప్రసాదు రెడ్డి తిరుపతి కార్పొండెంట్ ఆఫీసుకు బదిలీపై వెళ్లడం జరిగింది. ఆ స్థానంలో వేంపల్లి పట్టణంలో ఏడిగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర ఇటీవల ప్రమోషన్ పొంది డిఈ గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం నాగేంద్ర మాట్లాడుతూ నాకిచ్చిన ఈ అవకాశాన్ని నిరంతరం విద్యుత్ అధికారులు, విద్యుత్ కార్మికులు, విద్యుత్ వినోదాలందరు కూడా తప్పకుండా న్యాయం చేసే విధంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.అనంతరం విద్యుత్ శాఖ యూనియన్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణం కొరకు ముద్దిగారి బాబురెడ్డి రూ.20 వేల విరాళం

పులివెందుల పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన భవన సముదాయం నిర్మాణం కోసం వైఎస్సార్సీపీ లింగాల మండల కన్వీనర్ ముద్దిగారి బాబురెడ్డి రూ.20 వేల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని వైఎస్సార్సీపీ పులివెందుల పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి చేతుల మీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజుకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తూ విద్య, వైద్య రంగాలలో ఉచిత కోచింగ్ లు, నేత్ర సేకరణతో పాటు అన్ని సామాజిక సేవా కార్యక్రమాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయం పూర్తయితే మరింత విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం కలుగుతుందని అన్నారు. సమాజంలో సేవా భావం కలిగిన ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి భవన నిర్మాణాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలకు శాశ్వత కేంద్రంగా ఈ భవనం నిలవడంతో పాటు భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడే విధంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, భవన నిర్మాణానికి సహకరిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హితం కోసం నిర్మిస్తున్న ఈ భవనానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరి ఆశీస్సులు మరియు మద్దతుతో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు ముద్దిగారి బాబురెడ్డికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు

-ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు

పులివెందుల పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి అలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి అధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, విల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆహారం కోసం ఏ జీవిని చంపకూడదు- అందరూ శాకాహారులుగా మారాలి

-శాకాహార ప్రచార యాత్ర

సింహాద్రిపురం శాకాహారం వైపు మారడం అనేది జీవుల పట్ల కారుణ్యాన్ని, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన నిర్ణయం. జంతు వధను తగ్గించలని,ఆహారం కోసం ఏ జీవిని చంపకూడదు- అందరూ శాకాహారులుగా మారాలని,శాకాహార ప్రచార యాత్ర సింహాద్రిపురంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 10 నుండి 15 శాకాహార ధ్యాన ప్రచార రథాలతో 31 రోజులు, రోజుకు 2 నుండి 3 మెగా శాకాహార ప్రచార ర్యాలీలతో సాగుతున్న 'అహింసా ధ్యాన మహాసభలు ప్రభంజన యాత్ర' 4 రోజు ఉదయం బుధవారం సింహాద్రి పురం చేరుకుంది. సింహాద్రి పురం బై పాస్ రోడ్డు నుండి అంగర్ల బజార్ మీదుగా ఈ శాకాహార ప్రచార యాత్ర సాగింది.ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం ఆహారం కోసం ఏ జీవిని చంపకూడదు.. అందరూ శాకాహారులుగా మారాలి. ఈ యాత్ర లో ఆచార్య శ్రీనివాస్ బృందం, యాగంటి బాలకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమణ రెడ్డి, రమేశ్వర్ రెడ్డి, శివ కేశవ తదితరులు పాల్గొన్నారు.

నవ ధాన్యాల సాగుతో భూసారం పెంపు.

సింహాద్రిపురం : రైతులు పొలాలను ఖాళీగా ఉంచకుండా నవ ధాన్యాల సాగు చేపట్టాలని **apcnf nfa** మేరి అన్నారు. బుధవారం సింహాద్రిపురం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో కలిసి రైతులకు విత్తన గుళికలు చేసే కార్యక్రమం లో ఆమె పాల్గొని సూచనలు ఇచ్చారు. ఏవిధానం వల్ల భూసారం పెరుగుతుందని, ప్రధాన పంటకు ఎరువుల అవసరం ఉందన్నారు. సాగు ఖర్చులు కూడా బాగా తగ్గుతాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ని ఐఏతీజూ లతో రైతులకు విత్తనాల గుళికలు చేయించే కార్యక్రమం ప్రారంభించాన్నారు. ప్రస్తుతం ఎలినినో ప్రభావం తో ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువ చోటు చేసుకొంటాయిన్నారు. దీని నుండి రైతులు తప్పించుకోవటని కచ్చితంగా విత్తనాలను విత్తనాల గుళికలుగా మార్చి సాగు చేయటం మంచిదన్నారు. ఈ విధంగా సాగు చేయటం వలన వర్షాలు తక్కువైన, అలస్యంగా కురిసిన, ఎలాంటి పురుగులు విత్తనాలను పాడు చేయకుండా 6నెలల కాలం వరకు నిల్వ ఉండి విత్తన మొలక శాతం పెరుగుతుందన్నారు. అలాగే భూసారం పెరగటం, ఇంకా పశువు మేత కూడా లభిస్తుంద్దన్నారు. రైతులందరు ముందుకు వచ్చి ఈ విధానాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జిలు రవికా, రామకృష్ణ, జయమ్మ, తీంఎ లు, ఆయా గ్రామాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగుల శిక్షణాకేంద్రానికి ఆర్థికసాయం.

-దేవిరెడ్డి కుటుంబసభ్యుల సేవాస్ఫూర్తి ఆదర్శనీయం

పులివెందుల : ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకులు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి చిన్నకుమారుడు దేవిరెడ్డి యశ్వంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో క్రిస్టియన్ లైన్ వైఎస్ఆర్సిపి నాయకులు అర్కటవేముల డేనియల్ తదితరులు యశ్వంత్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. ఈసందర్భంగా తన జన్మదిన కానుకగా యశ్వశీత్ రెడ్డి వికలాంగుల టైలరింగ్ శిక్షణా కేంద్రానికి అందించిన ఆర్థిక సాయాన్ని డేనియల్ చేతుల మీద టైలరింగ్ శిక్షకులకు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈసందర్భాన్ని పురస్కరించుకొని చెన్నారెడ్డి కాలనీలోని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యాంగుడు ఉత్తమ్ రాజు కు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అర్కటవేముల డేనియల్, మహేష్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, ప్రభుటైలర్స్ యజమాని ప్రభు, టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి, శివాజీరాజారెడ్డి, జాన్ తిమోతి, కుట్టుశిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరమే ధ్యేయంగా వార్డుల్లో పర్యటన : వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలపై మాజీ మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి , పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి మరియు వైసిపి నాయకులుపర్యటించారు.మంగళవారం జయమ్మ కాలనీ, అహోబిలాపురం లో డ్రైనేజీ మంచి నీటి సమస్యలపై ప్రజల నుండి పలు వినతి మేరకు స్వయంగా వార్డులోకి వెళ్లి పరిశీలించి మున్సిపల్ అధికారులకు తెలిపి వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వై ఎస్ మనోహరరెడ్డి మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని,అధికారులతో చర్చించి, సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని, వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకెళ్లారు.

పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

-కోర్ కమిటీ సమావేశంలో వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు దీ.వి. శశికాంత్ రెడ్డిలి

పులివెందుల రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన ఉద్యమాలు, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై నిర్వహించిన వైఎస్సార్సీపీ కోర్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు దీ.వి. శశికాంత్ రెడ్డి పాల్గొని పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను పెంపొందించడం, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ శ్రేణులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా దీ.వి. శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ ప్రజల అశయాలతో ఏర్పడిన పార్టీ అని, ప్రజా సంక్షేమమే పార్టీ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండి వారి తరఫున పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో రైతులు, కూలీలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ అధినేత ఆలోచనలకు అనుగుణంగా ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలకు చేరువ కావాలని, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా పార్టీ తరఫున ఉద్యమాలు, నిరసనలు చేపట్టే అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు నిర్ణయించారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతానికి సంబంధించిన తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి, పార్టీ అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నాయకులు తెలిపారు.

షర్మిల నాయకత్వంలో పనిచేయడం గర్వకరణం

-దాదా గాంధీ ని కలిసిన ధ్రువ కుమార్ రెడ్డి

పులివెందుల : దాదా గాంధీ ని అనంతపురం లో కలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి , వల్లి .గాంధీ ధ్రువ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతు రాష్ట్ర రాజకీయంలో ముస్లిం, క్రిస్టియన్ ప్రధాన్యత ఉంది,ముందు విల్లశేధరు కాంగ్రెస్ వైపు ఉన్నారు.కాని రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత జగన్ రెడ్డి వైపు వెల్లారు,మల్లి రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిల రెడ్డి ఏపీసీసీ అద్యక్షులు గా నియమితులు కావడం తో మల్లి రాజశేఖర్ రెడ్డి అభిమానులు ,ముస్లిం,క్రిస్టియన్ ఓట్లు మల్లి కాంగ్రెస్ వైపు తిరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయ్,కావున పులివెందుల నియోజకవర్గం లో ముస్లిం, క్రైస్తవ నాయకులను గుర్తుంచి కాంగ్రెస్ పార్టీ చెసిన అభివృద్ధి గుర్చి వివరించి,వారిని పార్టిలోకి చెర్పించాలని,షర్మిలమ్మ నాయకత్వంలో మనం పనిచేయడం చాలా గర్వకరణం,షర్మిలమ్మ నాయకత్వం లో మనమంధరం గోప్ప నాయకులు గా తయారు అవతామణి అన్నారు.

ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు 44,104 దరఖాస్తులు

-ప్రత్యేక కేటగిరీ ధృవీకరణకు షెడ్యూల్ విడుదల - జూన్ 12 న ఎంపిక జాబితా విడుదల.

-ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ అమరేంద్ర కుమార్.

వేంపల్లె : ఇడుపులపాయ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ లో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు సంబంధించి మొత్తం 44,104 దరఖాస్తులు అందినట్లు ప్రవేశాల కన్వీనర్ డా. అమరేంద్ర కుమార్ తెలిపారు. ప్రత్యేక కేటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధృవీకరణ కోసం ప్రత్యేక షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు వెల్లడించారు. ప్రత్యేక కేటగిరీలకు చెందిన అభ్యర్థుల ధృవీకరణ కార్యక్రమం ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. వీఎస్ జి, సీఎపి, ఎన్ సిసి , స్పోర్ట్స్ కేటగిరీల అభ్యర్థులను తేదీల వారీగా విభజించి ధృవీకరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని సంబంధిత విద్యార్థులకు ఈ-మెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా తెలియజేయడంతో పాటు, ధృవీకరణకు ఎంపికైన వారి జాబితాను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. జూన్ 5న సీఎపి కేటగిరీకి చెందిన 85 మంది, ఎన్ సిసి కేటగిరీకి చెందిన 497 మంది, స్పోర్ట్స్ కేటగిరీకి చెందిన 167 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 749 మందికి ధృవీకరణ నిర్వహించనున్నారు. జూన్ 6న సీఎపి కేటగిరీలో 97 మంది, ఎన్ సిసి లో 487 మంది, స్పోర్ట్స్‌లో 164 మంది అభ్యర్థులు సహా మొత్తం 748 మందికి ధృవీకరణ చేపట్టనున్నారు. అదేవిధంగా జూన్ 8న వీఎస్ జి కేటగిరీకి చెందిన 282 మంది, సీఎపి లో 55 మంది, ఎన్ సిసి లో 305 మంది, స్పోర్ట్స్‌లో 119 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 761 మందికి ధృవీకరణ నిర్వహించనున్నారు. పీ హెచ్ కేటగిరీ కింద మొత్తం 195 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కేటగిరీకి సంబంధించిన ధృవపత్రాలను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ద్వారా ధృవీకరించనున్నందున, పీహెచ్ అభ్యర్థులు పై ప్రత్యేక కేటగిరీ ధృవీకరణకు హాజరుకావాల్సిన అవసరం లేదని తెలిపారు. మొత్తంగా ప్రత్యేక కేటగిరీ కింద 2,453 మంది అభ్యర్థులు ఉండగా, అందులో ఎన్ సి సి కేటగిరీలో అత్యధికంగా 1,289 మంది ఉన్నారు. స్పోర్ట్స్ కేటగిరీలో 450 మంది, వీఎస్ జి లో 282 మంది, సీఎపి లో 237 మంది, పీహెచ్ కేటగిరీలో 195 మంది అభ్యర్థులు ఉన్నట్లు వెల్లడించారు. ప్రత్యేక కేటగిరీ ధృవీకరణ కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా, ఆర్జీయూకేటీ ప్రవేశాలకు సంబంధించిన ఎంపిక జాబితాను జూన్ 12న విడుదల చేయనున్నట్లు కన్వీనర్ డా. అమరేంద్ర కుమార్ తెలిపారు.

పారదర్శక ఓటరు జాబితా తయారీకి సహకరించండి

-స్థానిక నేతలతో బీఎల్ఓ సమావేశం

పులివెందుల : పారదర్శక ఓటర్ జాబితా తయారీకి ప్రజలు సహకరించాలని బూత్ లెవల్ అధికారి పేర్కొన్నారు. మంగళవారం యర్రగుడిపల్లి స్కూల్ నందు బిఎల్ఓ లు ఎర్రగుడి పల్లె నాయకులు మరియు ప్రజలతో కొత్త ఓటర్లు, ఫోటో మార్పు, ఓటర్ యొక్క వార్డు మార్పులు, చనిపోయినవారి ఓట్లు తొలగింపు గురించి చేర్చించడం జరిగింది ఈరోజు సమావేశంలో ప్రతి ఇంట్లో కలర్ ఫోటోలు తీయించుకోమన్నారు ఇలా చేయడం వలన ప్రతి కుటుంబం పైన 500 రూపాయలు నుండి 1000 రూపాయలు భారం పడటం జరుగుతుంది ఈభారన్ని ప్రభుత్వం మే భరించాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో యర్రగుడిపల్లి నాయకులు కోళ్లభాస్కర్, పురుషోత్తం కృష్ణమూర్తి, సుమిత్ర, సుధాకర్, ప్రకాశం అజ్జరయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు అనుమతులు వేగవంతం చేయాలి

-స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలే లక్ష్యం : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

అన్నమయ్య బ్యూరో : అన్నమయ్య జిల్లాలో పరిశ్రమల స్థాపన, అభివృద్ధికి సంబంధించిన అనుమతుల ప్రక్రియను మరింత వేగవంతం చేసి పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సింగిల్ డెస్క్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత 35 రోజుల కాలంలో పరిశ్రమల స్థాపన, విస్తరణ, రీన్యూవల్‌ల కోసం మొత్తం 27 దరఖాస్తులు అందాయని తెలిపారు. వాటిలో 16 పరిశ్రమలకు సంబంధిత శాఖలు అనుమతులు, రెన్యూవల్ మంజూరు చేశాయని, మరో 10 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి అవసరమైన అనుమతులు జారీ చేయాలని పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీల శాఖ అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి పెట్టుబడి రాయితీల కింద జిల్లాలోని ఉత్పాదక రంగానికి చెందిన 27 యూనిట్లకు రూ.3.76 కోట్ల విలువైన రాయితీల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద జిల్లాలో 74 యూనిట్లకు రూ.2.26 కోట్ల మార్జిన్ మనీ విడుదల చేసినట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 27 యూనిట్లకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఎంఈజీపీ దరఖాస్తులను బ్యాంకులు త్వరితగతిన పరిశీలించి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అన్నమయ్య జిల్లాను పరిశ్రమల అభివృద్ధికి అనువైన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె. కృష్ణ కిశోర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వై.వి.కే. సుబ్బారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలి

- రాష్ట్ర బాలుర హక్కుల కమిషన్ సభ్యులు ధోని శ్రీనివాసులు

చెన్నూరు :- మండలంలోని కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్‌ను రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ దోని శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈ ఓ) శంషుద్దీన్, ఐసిడిఎస్ పీడీ రామాదేవి, గురువారం ఎంఈవో సునీతతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ దోని శ్రీనివాసులు మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేయడం ఒక బృహత్తర కార్యక్రమమని, దీని ద్వారా విద్యార్థులకు రుచికరమైన, పోషక విలువలు కలిగిన భోజనం అందుతున్నదని తెలిపారు. వంటశాలలో పనిచేస్తున్న సిబ్బంది పరిశుభ్రతతో కూడిన ఆరోగ్యకరమైన ప్రమాణాలను ఆహారాన్ని తయారు చేసి అందించాలని సూచించారు. స్మార్ట్ కిచెన్ పరిధిలో ఎన్ని పాఠశాలలకు, ఎంతమంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నారనే విషయాలను ఎంఈవో సునీతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనం తయారీ విధానం, ఆహార పాత్రల శుభ్రపరిచే విధానం, బాయిలర్, ఆర్ఓ ప్లాంట్, బయోగ్యాస్ ప్లాంట్ల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సునీత, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎనమల సుధాకర్, టీడీపీ సీనియర్ నాయకులు ఏటూరి రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ వైద్య విధానాల్లో 'క్వాంటం బయాలజీ' కీలకం: డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ వీసీ

విజయవాడ : వైద్య పరిశోధనలు, చికిత్సా విధానాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా రాబోయే రోజుల్లో 'క్వాంటం బయాలజీ' అత్యంత కీలకపాత్ర పోషించమందని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పులాల చంద్రశేఖర్ స్పష్టం చేశారు. వర్సిటీ ఆధ్వర్యంలో "క్వాంటం బయాలజీ: అణువుల నుండి వైద్యం వరకు" అనే అంశంపై నిర్వహించిన ప్రతిష్ఠాత్మక వెబ్‌నార్ సెమినార్ విజయవంతమైంది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల పాఠ్యాంశాల్లో క్వాంటం బయాలజీ విద్యా, శిక్షణా మాడ్యూళ్లను చేర్చేలా జాతీయ వైద్య కమిషన్‌కు విశ్వవిద్యాలయం తరపున ప్రతిపాదనలు పంపుతామని, త్వరలోనే డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సులను కూడా ప్రవేశపెడతామని వెల్లడించారు. ఆన్‌లైన్ ద్వారా హాజరైన ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి పి.ఎస్. ప్రద్యుమ్న ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రజా ఆరోగ్య వ్యవస్థలలో క్వాంటం సైన్స్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఐఐటీ తిరుపతి డైరెక్టర్ కె.ఎన్. సత్యనారాయణ ఆధునిక వైద్యంలో క్వాంటం భౌతికశాస్త్ర ఆవశ్యకతను తెలపగా.. ఐఐటీ ఢిల్లీ ఉ ఎయిమ్స్ ఢిల్లీ ప్రొఫెసర్ ఆరత్ కర్లా రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి జీవ ప్రక్రియలలో క్వాంటం దృగ్విషయాల పాత్రను విపులంగా వివరించారు. ఈ వెబ్‌నార్‌లో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టి. సాయి సుధీర్ మరియు పలువురు వైద్య విద్యా ప్రముఖులు పాల్గొన్నారు.

2027 పన్ డే వరల్డ్ కప్ తేదీలు ఖరారు

-దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాల్లో సంయుక్తంగా నిర్వహణ

పురుషుల వన్డే ప్రపంచకప్-2027 తాత్కాలిక షెడ్యూల్ వెల్లడైంది. ఈ మెగా టోర్నీని 2027 అక్టోబర్ 4 నుండి నవంబర్ 21 వరకు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాల్లో సంయుక్తంగా నిర్వహించనున్నారు. మొత్తం 54 మ్యాచ్‌లలో 41 మ్యాచ్‌లకు దక్షిణాఫ్రికా ఆతిథ్యమివ్వనుంది. ఈసారి టోర్నీని 14 జట్ల పాత ఫార్మాట్‌లో, రెండు గ్రూపులుగా నిర్వహించనున్నారు. 2003 తర్వాత ఆఫ్రికా ఖండంలో జరుగుతున్న మొదటి పురుషుల వన్డే ప్రపంచకప్ ఇదే కావడం విశేషం.

ఏపీ ఎక్సైజ్, మైనింగ్ శాఖలు దేశానికి ఆదర్శంగా నిలవాలి

-ఎక్సైజ్ ఆదాయం పెంచడంతో పాటు ప్రజల ఆరోగ్యమూ ముఖ్యమే

-మైనింగ్ రంగంలో అక్రమాలు నిరోధించి ఆదాయం పెంచుతున్నాం

-గత ఐదేళ్ల మైనింగ్, ఎక్సైజ్ శాఖల్లో దోపిడీకి రాష్ట్రం బలైపోయింది

-అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

మదనపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మైనింగ్ అధికారులు, ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరగని దోపిడీ లేదు. చేయని స్కాము లేదు. 2019 ఎన్నికలకు ముందు మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక దశల వారీగా మాఫీ చేస్తానన్నారు. తర్వాత ఏకంగా.. కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్ది ఏకంగా రూ.3500 కోట్ల స్కాం చేశారు. మల్టీ నేషనల్ బ్రాండ్లను రాష్ట్రం నుండి తరిమికొట్టి.. సొంత బ్రాండ్లతో దోచుకున్నారు. మద్యం అమ్మకాలు పెంచుకోవడానికి ఏకంగా ఉపాధ్యాయుల్ని మద్యం షాపుల ముందు కాపలా పెట్టారు. డిజిటల్ పేమెంట్లు లేకుండా చేసి మొత్తం లావాదేవీలు క్యాష్ అండ్ క్యారీ రూపంలో నడిపించి వేల కోట్లు దిగమింగారు. రాష్ట్రంలో నాణ్యమైన మద్యం అందుబాటులో లేకపోవడం, ధరలు అధికంగా ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుండి దిగుమతి ఎక్కువైంది. నాటు సారా క్యాంపుల్ని వైసీపీ నేతలే దగ్గరుండి నడిపించారు. కూటమి అధికారంలోకి వచ్చాక మద్యం పాలసీని సమూలంగా మార్చాం. ఎక్సైజ్ వ్యవస్థను ఏకీకరించాం. ఫలితంగా కల్తీ మద్యం అమ్మకాలు ఎక్కడా లేకుండా పోయాయి. అక్రమ రవాణా నిలిచిపోయింది. రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూనే ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తున్నాం. డిజిటల్ లావాదేవీలు 60 శాతానికి చేరుకున్నాయి. త్వరలోనే 100 శాతం చేసేందుకు కృషి చేస్తున్నాం. మద్యం షాపుల్లో టైమింగ్, బెల్టు షాపులు, అక్రమ రవాణా విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. రాష్ట్రాన్ని నాటు సారా రహితంగా ఇప్పటికే మార్చాం. గంజాయిని నిర్మూలించాం. రీహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా బాధితులకు అండగా నిలిచాం. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను ప్రక్షాళన చేసి అభివృద్ధి బాటలో నడుస్తున్నాం. మరోవైపు మైనింగ్ రంగంలో మార్పులు తీసుకొచ్చి ఆదాయం పెంచుతున్నాం. గతంలో లీజుల్ని రద్దు చేసి అవస్థలకు గురి చేస్తేప్రస్తుతం అన్ని లీజుల్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్ర మైనింగ్ రంగంలో మార్పులతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. త్వరలోనే బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్ క్లస్టర్ కూడా ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయబోతున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

రాత్రికి రాత్రే ప్రభుత్వ భూమిలో వెలసిన కూసాలు - భూ కబ్జాను అడ్డుకున్న సిపిఎం - అధికారులు అండదండలతోనే భూ కబ్జాలు - సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములు కబ్జాల పర్వం కొనసాగుతోందని, మదనపల్లి మండలంలో భూ బాగోతం యథేచ్ఛగా సాగుతోందని, కంచే చేను మేసిన చందంగా ప్రభుత్వ భూములు కాపాడాల్సిన రెవిన్యూ అధికారులు, రాజకీయ నాయకులతో కుమ్మక్కై భూములు దురాక్రమణకు శ్రీకారం చుట్టారని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ధ్వజం ఎత్తారు. గురువారం కోళ్ళబైలు గ్రామం సర్వే నెంబర్ 529 లో రాత్రికి రాత్రే కూసాలు నాటి రెండు ఎకరాలు కబ్జా చేసిన స్థలాన్ని సందర్శించి నిరసన తెలిపారు. జిల్లా కేంద్రం అయిన తర్వాత ప్రభుత్వం భూములను రికార్డులు తారుమారు చేసి కాజెయ్యడం, ఆ భూమిని లేఅవుట్‌గా చూపించడం, ప్లాట్లు వేసి విక్రయాలు చేయడం లాంటి ఆక్రమణలు జోరుగా జరుగుతోందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనూ ఈ భూబాగోతం దర్జాగా సాగుతున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. రియల్ ఎస్టేట్ మాఫియాకు అధికారపార్టీ నాయకులు, రెవెన్యూ అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో భూములు చెరపట్టే కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతూ వస్తోందని దుయ్యబట్టారు. భూ ఆక్రమణలను అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు సైతం దందాల్లో భాగస్వాములు కావడం కారణంగా అడ్డులేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు జానెడు ఇంటి జాగా కోసం గుడిసెలు వేసుకుంటే బెదిరింపులకు పాల్పడి, దాడులు చేసే అధికార యంత్రాంగం భూ కబ్జా దారులకు వంత పాడటం దుర్మార్గం అన్నారు. భూ కబ్జాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని, మదనపల్లి మండలంలోని వి.కె.పల్లి, కోళ్లబైలు, బసినికొండ గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయో లెక్క తెల్చాలని డిమాండ్. భూ ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టాలని, రాత్రికి రాత్రే కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీయూసీ నాయకులు కృష్ణమూర్తి, సిపిఎం నాయకులు నాగరాజు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత తోనే బిసిల అభివృద్ధి, రాజ్యాధికారం సాధ్యం

- బిసివై పార్టీ అధ్యక్షులు బోదే రామచంద్ర యాదవ్, బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోదెం రాజశేఖర్ స్పష్టం

- మదనపల్లెలో ఇరువురి మర్యాద పూర్వక కలయిక

వెనుకబడిన తరగతుల (బిసి) అభివృద్ధి, సాధికారత, రాజ్యాధికారం కోసం బిసి సంఘాల ఐక్యత ఎంతో అవసరం అని బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోదెం రాజశేఖర్, బిసివై పార్టీ అధ్యక్షులు బోదే రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లెకు విచ్చేసిన బిసివై పార్టీ అధ్యక్షులు బోదే రామచంద్ర యాదవ్ బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బోదెం రాజశేఖర్ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిసివై పార్టీ అధ్యక్షులు బోదే రామచంద్ర యాదవ్ కు బిసి హక్కుల పోరాట సమితి నాయకులు సాదర స్వాగతం పలికి దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు చర్చించి, పలు విషయాలను పంచుకున్నారు. బిసిలు అందరూ తమ విభేదాలను పక్కన పెట్టి, ఒకే వేదికపైకి రావడం ద్వారా మాత్రమే చట్టసభల్లో సముచిత స్థానం, ఆర్థికాభివృద్ధి, రిజర్వేషన్ల ఫలాలు పూర్తి స్థాయిలో అందుకోగలరని అభిలాషించారు. టీసీ ఐక్యత రాజ్యాధికార సాధన, జనాభాలో అత్యధిక శాతం ఉన్న టీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే అన్ని కులాల విభేదాల వీడి ఐక్యతగా వుండాలని అన్నారు. బిసిల పేరు చెప్పుకునే అధి నాయకులు స్వప్రయోజనాలు పక్కనపెట్టి, సామాజిక న్యాయం కోసం కులాలకతీతంగా కలిసి పనిచేయాల్సిన చారిత్రక అవసరం ఉందని అన్నారు. టీసీలకు విద్య, ఉద్యోగాల్లోనే కాకుండా ఆర్థికంగా, రాజకీయంగా సాధికారత లభించినప్పుడే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా బిసి హక్కుల పోరాట సమితి నాయకులు రామలింగ, రామాంజులు, చిన్న రెడ్డెప్ప, సుబ్బారాజు, సిద్దయ్య, మోహన్, శ్రీనివాసులు, చంద్రయ్య, జయన్న, గంగిరెడ్డి, మోహన్ యాదవ్, శ్రీనివాసులు, వెంకటేష్, సుధాకర్, కుమార్ తదితరులు బోదే రామచంద్ర యాదవ్ ను కలవడం జరిగింది.

"ప్రజల భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది" : జిల్లా ఎస్పీ నితికా పంత్ లిప్స్

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: : పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ ఆఫ్ స్మార్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో సోలార్ లైట్ల పంపిణీ కార్యక్రమం శనివారం తిర్యాని పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ శ్రీమతి నితికా పంత్ ఐపీఎస్ హాజరై తిర్యాని మండలంలోని పలు గ్రామాల ఆదివాసీ ప్రజలకు 87 సోలార్ లైట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగువరచేందుకు ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యుత్ సౌకర్యాలు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో సోలార్ లైట్లు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఆదాకు కూడా సోలార్ శక్తి దోహదపడుతుందని పేర్కొన్నారు. పోలీస్ శాఖ కేవలం చట్ట అమలు, శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా ప్రజల సంక్షేమం, భద్రత, సామాజిక అభివృద్ధి కోసం కూడా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన వంటి అంశాలపై నిరంతరం కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, రోటరీ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ అనిత రెడ్డి, వెంకటేశ్వరి, రెబ్బెన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంజయ్, తిర్యాని సబ్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు,లింగాపూర్ ఎస్ఐ సురేష్ , పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన బిఎస్సార్ మున్సిపల్ విద్యార్థినులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు

: పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బీఎస్సార్ మున్సిపల్ పాఠశాలకు చెందిన 15 మంది పదవ తరగతి బాలికలు నూజీవీడు, ఇడుపులపాయ, ఒంగోలు IIITల్లో సీట్లు సాధించడం ఎంతో గర్వకారణమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో త్రిబుల్ ఐటీ కు ఎంపికైన విద్యార్థినులను, అలాగే పాఠశాల హెడ్ మాస్టర్ జ్యోతిలక్ష్మిను మంత్రి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ... గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రతిభతో ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం సమాజానికి ప్రేరణ అని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితులు, సామాజిక పరిస్థితులు ఏవైనా సరే, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. మా సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 25 మంది యువతులకు లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా ఉచిత శిక్షణతో పాటు వసతి సౌకర్యం అందిస్తున్నామని తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.... మీకు ఏ విధమైన సహాయం కావాలన్నా నేను, మా సంస్కృతి సేవా సమితి ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం. మీరు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. భవిష్యత్తులో మీరు మరింత ముందుకు వెళ్లేందుకు అవసరమైన సహకారం అందించడానికి మేము సిద్ధంగా ఉంటాం అని హామీ ఇచ్చారు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి కూడా అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

బాధిత మహిళలకు అండగా 'భరోసా' కేంద్రాలు: అడిషనల్ డీసీపీ రామానుజం

ఖమ్మం: చిన్నారులపై హింసను అరికట్టడానికి, బాధిత మహిళలకు సమగ్ర సేవలను అందించడానికి 'భరోసా' కేంద్రాలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తూ అండగా నిలుస్తున్నాయని అడిషనల్ డీసీపీ రామానుజం అన్నారు. లైంగిక వేధింపులు, గృహ హింస గురైన మహిళలు, పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ, వైద్య, కౌన్సెలింగ్, పునరావాస సేవలను అందించడంలో భరోసా కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. బాధితులకు చేయూతనిచ్చే ఈ సేవల సమర్థవంతమైన నిర్వహణకు గాను పోలీసు,రెవిన్యూ, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ శాఖల తదితర అధికారులందరూ ఒకే ప్రాంగణంలో ఉండి బాధితులకు అవసరమైన అన్ని సేవలను సమన్వయంతో అందిస్తారన్నారన్నారు. పోలీస్ స్టేషన్, కోర్టుల వాతావరణానికి దూరంగా, బాధితులకు ఎలాంటి భయం లేకుండా సురక్షితమైన, గోప్యమైన వాతావరణంలో సాయం అందేలా చూస్తారన్నారు. బాధిత మహిళలు, పిల్లలకు అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు, చికిత్స అందించడంతో పాటు నిపుణులైన సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి మనోధైర్యాన్ని నింపుతారన్నారని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు నుండి కోర్టు విచారణ పూర్తయ్యే వరకు

న్యాయ నిపుణులు ద్వారా బాధితులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించి న్యాయం జరిగేలా చూస్తారన్నారు.బాధితుల కోసం స్వల్పకాలిక ఆశ్రయం, చదువుకునే సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి శిక్షణ ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా తోడ్పాటునుఅందిస్తారన్నారు ఈసమావేశంలో ICPS అధికారులు,, వైట్ట్ లైన్ ప్రతినిధులు,జాజ ద జేజేబు సభ్యులు, సభ్యులు, ఇూాూా ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ాజుూా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, కౌన్సిలర్లు, దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరం.. రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నర్సింహులు.

ధర్మవరం: విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరములను నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ కంటి అంతః నివారణ అధికారి డాక్టర్ సంకారపు నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 16వ తేదీ నుండి జూలై 15వ తేదీ వరకు విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, విద్యార్థులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు గురువులు విద్యార్థులకు తెలియజేసి వారికి కంటి వెలుగును ప్రసాదించాలని తెలిపారు. ఇప్పటివరకు కళ్ళజోడు వాడుతున్న వారు సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకొని అందుకు అనుగుణంగా కళ్ళజోడు మార్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా కలదు అని తెలిపారు. చదువులో బాగా రాణించాలంటే చక్కటి కంటి చూపు ఎంతో అవసరము అని వారు స్పష్టం చేశారు. అలాగే పాఠశాలలో బోర్డు పైన అక్షరాలు సరిగా కనబడిన వారు కొత్తగా కట్టి పరీక్షలు చేయించుకొని అందులో దృష్టి లోపాన్ని గుర్తిస్తే తప్పనిసరిగా కళ్ళజోడును ఉపయోగించ వలసి వస్తుందని తెలిపారు.

ఈ పరీక్షలు పట్టణంలోని ఎస్బిఐ కాలనీలోని మధు కంటి ఆసుపత్రిలో ఉచిత శిబిరమును నిర్వహిస్తారని తెలిపారు. తదుపరి బీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ, రోటరీ క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి ,నరేందర్ రెడ్డి, జయసింహ, శివయ్య, నాగభూషణ, పెద్దారెడ్డి తో కలిసి శిబిరమునకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.

పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్న కార్పొరేటర్ గుమ్మడి రాజ్‌కుమార్

కరీంనగర్ జిల్లా బ్యూరో : సీతారాంపూర్ 23వ డివిజన్‌లో పరిశుభ్రతకి ప్రాధాన్యత ఇస్తూ కార్పొరేటర్ గుమ్మడి రాజ్‌కుమార్ గారు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈరోజు డివిజన్ పరిధిలో సుమారు 40 మంది పారిశుద్ధ్య సిబ్బందితో ప్రత్యేక గ్యాంగ్ వర్క్ నిర్వహించి పలు కాలనీలలో విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు చేపట్టించారు. ఈ సందర్భంగా బృందావన్ కాలనీ, సాయి బాలాజీ నగర్, ఆర్టీసీ కాలనీ, సూర్యనగర్ మరియు మెయిన్ రోడ్, ప్రాంతాలలో డ్రైనేజీలు మరియు రహదారులను శుభ్రం చేయించారు వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ గుమ్మడి రాజ్‌కుమార్ తెలిపారు. డివిజన్‌ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు

21న నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

-పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

-అభ్యర్థులు ఆభరణాలు ధరించవద్దు

-విధిగా నిబంధనలు పాటించాలి

-ఈసారి పరీక్షకు 15 నిమిషాలు అదనం

-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ జిల్లా:బ్యూరో : ఈనెల 21న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించే నీట్ పరీక్షను భద్రత నడుమ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో విద్య, వైద్య , ఆర్టీసీ, పోలీస్, ఎన్పీడీసీఎల్ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో 3,001 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5:15 గంటల వరకు ఉంటుందని.. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి పరీక్షకు 15 నిమిషాలు ఎక్కువ సమయం ఉంటుందన్నారు. అభ్యర్థులు పాస్ ఫోటో, గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఆభరణాలు, షూలు ధరించి రావద్దని.. నిబంధనలు విధిగా పాటించాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిర్వహణ, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అజాఎఇశ్రీ అధికారులను.. పరీక్ష కేంద్రం వద్ద ముందులతో శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షకు రెండు రోజుల ముందే అధికారులు.. పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు బృందంగా ఏర్పడి పరీక్ష నిర్వహణను విజయవంతం చేయాలన్నారు. సెంటర్ కో జిల్లా అధికారి నియామకం పరీక్షను పకడ్బందీగా నిర్వహించేలా పరీక్ష కేంద్రానికి అదనంగా ఒక జిల్లా అధికారిని నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదే రోజున యోగా దినోత్సవం సందర్భంగా ర్యాలీ ఉంటుంది కాబట్టి విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలన్నారు. ప్రశ్నాపత్రం, సమాధాన పత్రాలు రవాణాకు ప్రత్యేక బందోబస్తు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ పంకజ్ సింగ్, డీఈఓ ప్రశాంత్, అశోక్ రెడ్డి, ఏసీపీ సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నీట్ (యూజీ)-2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు..!

-జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.

వైస్సార్ కడప, : మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో "నీట్" పరీక్ష నిర్వహణపై. ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, డిఆర్వో మల్లికార్జునుడు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. జూన్ 21న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న ఈ పరీక్షకు వైఎస్సార్ కడప జిల్లాలో మొత్తం 3,148 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందులో కడప పట్టణ పరిధిలో 2,386 మంది, ప్రొద్దుటూరు పరిధిలో 762 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారని.. కడపలో 8 కేంద్రాలు, ప్రొద్దుటూరులో 2 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కడపలోని ఎన్కేఆర్ అండ్ ఎన్కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 418 మంది, మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో 408 మంది, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 360 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. వైఆర్జెడ్ఎస్ఎచ్ బాలికల పాఠశాల, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల,

ప్రభుత్వ పురుషుల కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం కేంద్రాల్లో ఒక్కో కేంద్రంలో 240 మంది చొప్పున పరీక్షకు హాజరుకానున్నారన్నారు. అలాగే ప్రొద్దుటూరులోని యోగి వేమన విశ్వవిద్యాలయం వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అత్యధికంగా 528 మంది, ఏపీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 234 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారన్నారు. పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 264 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థుల ప్రవేశం, బయోమెట్రిక్ ధృవీకరణ, భద్రతా తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, జామర్లు, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప, ప్రొద్దుటూరు సిటీ కో ఆర్డినేటర్స్ మునీష్ మీనా, జయచంద్రా రెడ్డి, పోలీసు, రెవెన్యూ, ఏఓఎస్డీడిసిఎల్, మెడికల్, లేబర్, డిసేఐల్, పోస్టల్ తదితర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జూలై 11వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి

-సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు.

ధర్మవరం: పట్టణంలోని ధర్మవరం కోర్టులో జూలై 11వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిని, అడిషనల్ జూనియర్స్ సివిల్ చర్చ్ వెంకట హరీష్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి వెంకటేశ్వర్లు కోర్టు చాంబర్లో న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జడ్జీలు మాట్లాడుతూ లోక్ అదాలత్లో రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. న్యాయవాదుల దగ్గర చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కేసులు, రాజీ

అయ్యే కేసులను గుర్తించి లోక్ అదాలత్తో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ లోక అదాలత్తో అధిక కేసులు పరిష్కరించుకునేలా న్యాయవాదులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బాలుడి కి పరామర్శిన బంగారు రెడ్డి

ప్రొద్దుటూరు పట్టణం లోని 3 వ వార్డ్ మాజీ వాలంటీర్ వాహిద కుమారుడి కి ఐధవారం ఫైర్ ఆక్సిడెంట్ జరిగింది.హొ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాత కోట బంగారు మునిరెడ్డి పట్టణం లోని జ్యోతి హాస్పిటల్ కి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న బాలుడు కు పరామర్శించారు.హొ అయన వెంట గురునాథ్ రెడ్డి,మరియు భాషా ఉన్నారు.

ఘనంగా " షా హుస్సేన్ వలి" స్వామి బర్సీ

నలాం ప్రొద్దుటూరు: ప్రతి సంవత్సరం మొహరం మాసం 8వ రోజున నిర్వహించే శ్రీశ్రీశ్రీ హజరత్ షా హుస్సేన్ వలి స్వామి వారి బర్సీ బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బంగారు బజార్ లోని షాహుసైన్ వలి స్వామివారి దర్గా నందు ఉదయం నమాజ్ అనంతరం ఖురాన్ పఠనం చేశారు . అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో బర్సి కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.భక్తులు స్వామివారికి ఘనమైన పూల దుప్పటి , గంధం సమర్పించి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫాతేహా అనంతరం దువా చేసారు. ఈ కార్యక్రమం ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ద ప్రొద్దుటూరు అంజుమన్ అహ్లే ఇస్లాం కమిటీ అధ్యక్షులు డా. వి.ఎన్. ముక్తియార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఉపాధ్యక్షులు బొల్లారం భాషా , కమిటీ కార్యదర్శి ఖురేషి ఇలియాస్ , అంజుమన్ సభ్యులు కె. ఖలీల్ భాషా , ఇతర అంజుమన్ సభ్యులు హాజరయ్యారు. వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడగా, సమాజ శాంతి, సౌభ్రాతృత్వం మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కర్నూల్ రేంజ్ లో 12 మందికి ఎస్ఐలకు సిఐలుగా పదోన్నతి..

నలాం ప్రొద్దుటూరు: అనంతపురం డీఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేసుకున్న ఎస్సై లు. ఎస్ఐల నుండి పదోన్నతులు పొందిన సిఐలు వారి వారి జిల్లాలకు కేటాయింపు. హొసీఐలుగా పదోన్నతి పొందిన అరుణ్ రెడ్డి, నరేష్, వెంకటేష్,శిక్షావలి, ధనుంజయలు, శ్రీనివాసులు, జీవన్ రెడ్డిలు.

ఫోటోలకే హాజరు.. పనికి డుమ్మా..!

తొండూరు : గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం పూర్తిగా గాడి తప్పింది. పని చేయకుండా కేవలం హాజరు వేయించుకుని ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నారనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం పనికి వెళ్లిన కూలీలు యన్ యం యం యన్ యాప్‌లో ఫోటో దిగిన వెంటనే ఇంటికి వెళ్లిపోతున్నారని,మధ్యాహ్నం మళ్లీ ఫోటో కోసం మాత్రమే హాజరవుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఉదయం వెళ్లిపోయిన కూలీలకు మధ్యాహ్నం ఫోటో కోసం ఫీల్డ్ అసిస్టెంట్లే స్వయంగా ఫోన్లు చేసి పిలిపిస్తున్నారనే సమాచారం బయటకు వస్తోంది. ఫలితంగా క్షేత్రస్థాయిలో ఎలాంటి పని జరగకపోయినా,రికార్డుల్లో మాత్రం పనులు జరిగినట్లు చూపించి బిల్లులు డ్రా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఐ టీ ఐ ప్రాక్టికల్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

-ప్రైవేట్ ఐటీఐ సెల్ఫ్ సెంటర్లను రద్దు చేయాలి.

-PGRSలో ఫిర్యాదు చేసిన PSU, AISB నాయకులు

సలాం ప్రొద్దుటూరు (కడప): కడప జిల్లాలో జూలై 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఆల్ ఇండియా ట్రేడ్ టెస్ట్ (ూ×ు) ప్రాక్టికల్ పరీక్షలను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, అలాగే ప్రైవేట్ ఐటీఐలలో అమలవుతున్న సెల్ఫ్ సెంటర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ూ+=ూ)లో ఫిర్యాదు చేసినట్లు ప్రగతిశీల విద్యార్థి సంఘం (ూఖ) రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ూ×ూదీ) రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో 23 ప్రయివేట్ ఐ టీ ఐ కాలేజీలలో 3914 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరందరికి కాలేజీ యాజమాన్యం విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా గ్యారెంటీ పాస్ స్కీం పద్ధతుల్లో విద్యార్థులను చేర్చుకొని ప్రభుత్వం నుండి తప్పుడు ప ద్ధతిలో స్కాలర్షిప్ పొందడంతో పాటు జూలై ఆరో తేదీ నుంచి జరిగే ప్రాక్టికల్ పరీక్షలలో ప్రైవేట్ ఐటీఐలలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వున్నాయి. గతంలో పలుమార్లు ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కనీసం వసతులు లేకపోయినా అధికారులను మేనేజ్ చేసుకొని ప్రత్యేకంగా సెల్ఫ్ సెంటర్ వేయించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ విధానం కారణంగా పరీక్షల విశ్వసనీయత దెబ్బతింటోందనే అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఈ విధానాన్ని రద్దు చేసి ఇతర గుర్తింపు పొందిన ప్రభుత్వ లేదా తటస్థ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా పరిపాలన, నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే సంస్థలు, సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ప్రతిభకు న్యాయం జరిగేలా పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా యూత్ లీగ్ నాయకుడు చిరంజీవి పాల్గొన్నారు.

చంద్రబాబు మీది వెన్నుపోటు పార్టీ

-రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

సలాం ప్రొద్దుటూరు: ప్రజలకు అమలు చేసే హామీలు మాత్రమే ఇవ్వాలి ?నోటికి వచ్చినట్లు హామీలు ఇస్తే ఎట్లా ? ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్దానమైన నెరవేర్చారా ? చంద్రబాబు మీది వెన్నుపోటు పార్టీ అని రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం దొరసానిపల్లి లోని అయన స్వగృహంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులతో సమావేశంలో మాట్లాడి "చంద్రబాబు వెన్నుపోటు రెండేళ్లు" అనే పోస్టర్ విడుదల చేసారు.అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడారు. బాబు ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతుందన్నారు.హొసంక్షేమంహొ,అభివృద్ధి, స్త్రీ మాన , ప్రాణానికి రక్షణ ఇచ్చాడా ?ప్రజలకు బాబు ఏమి ఇచ్చాడు ? హామీలు నెరవేర్చారా? కొత్త పెన్షన్ ఇచ్చారా ? అదే వైయస్ జగన్ తన ప్రభుత్వంలో ఆరు నెలలకు ఒకసారి కొత్త పెన్షన్ మంజూరు చేసేవారన్నారు. వికలాంగులు వితంతువులు 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీ లకు పెన్షన్ ఇస్తానని ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం వచ్చాక 100 రోజుల్లో ఇస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు. ఇస్తానని మాట చెప్పి ఇవ్వకుంటే ప్రజల్ని మోసం చేయడం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి ఒకరికైనా ఇచ్చారా అని ఘాటుగా ప్రశ్నించారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పారు కానీ ఒక ఉద్యోగం అయినా ఇచ్చారా అని నిలదీశారు. నిరుద్యోగులకు జగన్ ప్రభుత్వంలో సచివాలయల ద్వారా 1.30 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. వీటిలో ఒక ఉద్యోగం కూడా రికమండేషన్ ద్వారా ఎవరికి రాలేదన్నారు. బాబు ప్రభుత్వం రైతులకు మోసం చేసిందన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులు డబ్బులు కట్టలేక ఇంట్లకు పరిమితమవుతున్నారని ,కొందరు గుమస్తాలుగా పనిచేస్తున్నారని అయన అవేదం వ్యక్తం చేశారు. కేవలం పెద్దింటి పిల్లలు మాత్రమే చదువులు కొనసాగిస్తున్నారన్నారు. 25 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులు వైయస్సార్ ఇచ్చారని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా లక్షల మంది ప్రాణాలు కాపాడారని ఆయన చెప్పారు. కరెంట్ బిల్ పెంచి ప్రజలపై అదనపు భారం మోపారన్నారు . డీజిల్ ,పెట్రోల్ పెంచామని చెప్పి ఆరుసార్లు ఇప్పటికే పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యవసర ధరలు పెరగవని చెప్పారు కానీ పేదోడు పట్టేడు అన్నం కోసం పాట్లు పడుతున్నాడని చెప్పారు. రైతులు,చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. మూడు సెంట్ల లో ఇల్లు కట్టిస్తానని చెప్పి కట్టించలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు కాబట్టే తాము ప్రశ్నించడానికి శాంతియుత వాతావరణంలో నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే పోలీసులతో ఆంక్షలు విధిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం చాలా బలమైందని దీన్ని బాబు తెలుసుకోవాలని ఆయన చెప్పారు. అమ్మ ఒడి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి 20 లక్షల విద్యార్థులకు ఇవ్వకుండా ఎగరు కొట్టారన్నారు. కొందరికి మాత్రం 9 నుంచి 13 వేల రూపాయలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం వచ్చాక ఏ పథకమైన సజావుగా జరుగుతుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు ఎవరైనా సరే వారు చెప్పే వీధిలో లేదా వార్డులో వస్తామని వార్డు ప్రజలకు వందమంది పిలిపించి అందరి ముందర ఎవరికైనా ఆరు సిలిండర్లు వచ్చాయా లేదా అడిగి తెలుసుకుంటామన్నారు.100 మందిలో 60 మంది వచ్చిందని నిరూపిస్తే తాను రాజకీయాల్లో రానని సవాల్ విసిరారు. ఈనెల 4వ తేదీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నామని ఆయన చెప్పారు.8 వ తేదీన ఫోటో ప్రదర్శన,12 వ తేదీన పదివేల మందితో ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు.

ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాపై పోలీసుల మెరుపు దాడి

-6 మంది క్రికెట్ బుకీలు అరెస్ట్

-అరెస్టు వివరాలను వెల్లడించిన ప్రొద్దుటూరు ఏ ఎస్ పి విభూ కృష్ణ

సలాం ప్రొద్దుటూరు : పొద్దుటూరులో ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాపై పోలీసులు మెరుపుదాడులు నిర్వహించి ఆరుగురు బుకీలను అరెస్ట్ చేశారు. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా మరో 12 మందిపై ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. క్రికెట్ బుకీల అరెస్ట్ వివరాలను మంగళవారం సాయంత్రం ఏఎస్పీ విభూకృష్ణ మీడియాకు వెల్లడించారు. ప్రొద్దుటూరులో క్రికెట్ బెట్టింగ్ నిర్వహణపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలోనే ఎర్రగుంట్ల-జమ్మలమడుగు బైపాస్ రోడ్డులో క్రికెట్ బుకీలు ఉన్నారని సమాచారం రావడంతో వన్ టౌన్ సీఐ టీవీ కొండారెడ్డి, ఎస్ఐలు శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ప్రొద్దుటూరు మండలంలోని కామనూరు గ్రామానికి చెందిన గోపిరెడ్డి సుదీప్ రెడ్డి పాటు అశోక్ కుమార్ రెడ్డి, అకుల పవన్ నరసింహులు, షేక్ నాగ మస్తాన్ వల్లి, మూలి వెంకటేష్, పొట్టిపాటి శ్రీనివాసులు రెడ్డి లు ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ కు సంబంధించిన బెట్టింగ్ లావాదేవీలను చూసుకుంటూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుదీప్ రెడ్డికి చెందిన ల్యాప్టాప్, మొబైల్ ఫోన్లను పరిశీలించగా బెట్టింగ్ యాప్స్ యూజర్ ఐడీలు, యూఆర్ఎల్ లింకులను బుకీలకు పంపించి వందేలు నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయింది. ఇతను ఇతర బకీలతో కలసి విద్యార్థులు, ప్రజల నుంచి పందేల కోసం డబ్బు తీసుకుంటూ వ్యవస్థీకృత ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలింది. వీరి వద్ద నుంచి రూ. 2.20 లక్షలు నగదు, హెచ్పీ ల్యాప్టాప్, 10 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బుకీలకు చెందిన 18 అకౌంట్లలోని రూ. 4.14 లక్షలను ఫ్రీజ్ చేశారు. వీరికి వివిధ ప్రాంతాలకు చెందిన మరో 12 మందితో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వ్యాపారాల చిన్న, జగదీష్, తేజ, ధర్మారెడ్డి, వీరభద్రుడు అలియాస్ బద్రి, మౌర్య వర్ధన్ రెడ్డి, రాఘవేంద్రాచారి, రవీంద్ర, సన, హరీష్, సూరి రాయల్, సురేంద్రపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు ఏఎస్పీ విభూకృష్ణ తెలిపారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడితే సహించేది లేదని ఏఎస్పీ అన్నారు. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడిన ముఠాను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన ।వన్టౌన్ సీఐ టీవీ కొండారెడ్డి, ఎస్ఐలు ఎన్ శ్రీనివాసులు, జి మధుసూదన్ రెడ్డి, సిబ్బంది లాల్ పీర్, రామచంద్రలను ఏఎస్పీ విభూకృష్ణ అభినందించారు. వీరికి ప్రత్యేక రివార్డు కోసం ఎస్పీకి సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు..

Published and Owned by Banaganapalli Shaik Khajamohiddin, Printed at M/s. VSAR PUBLICATIONS, D.No. 4-50, NEHRU ROAD, PRODDATUR, Y.S.R., ANDHRA PRADESH - 516360. and Published from D.No. 4-50, NEHRU ROAD, PRODDATUR, Y.S.R., ANDHRA PRADESH - 516360 Editor : Banaganapalli Shaik Khajamohiddin, PRGI No. APTEL/26/A4268, Cell No: 9491430896, E-mail: b.s.khajamohiddin@gmail.com